ShareChat
@nag66apotti

చెడు అలవాట్లు ఉన్నవాడు
మారుతాడేమో.. కానీ
చెడ్డ ఆలోచనలు ఉన్నవాడు
మాత్రం
జన్మలో మారడు

TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 45 బుధవారం, అక్టోబర్ 14, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## సింగరేణి లాభాల్లో కార్మికుడి వాటా
# రూ.1,53,912



- కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 దసరా బోనస్ వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్,అక్టోబర్13 :** సింగరేణి బొగ్గు గని కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా శుభవార్త అందిం చింది. సంస్థలో పనిచేస్తున్న శాశ్వత ఉద్యోగులకు లాభాల వాటా కింద ఒక్కొక్కరికి రూ.1,53,912, కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 చొప్పున బోనస్ చెల్లించనున్నట్టు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ నిర్ణయంతో సింగరేణిలో పనిచేస్తున్న 38,737 మంది శాశ్వత ఉద్యోగులు, 29,717 మంది కాంట్రాక్టు కార్మికులకు ప్రయోజనం కలగనుంది. సంస్థ మిగతా2లో...

# ప్రపంచంతో కలిసి ఎదుగుతున్న భారత్

- ఎవరి ప్రయోజనాలకూ భంగం కలిగించం: ప్రధాని మోదీ
- బలమైన ఆర్థిక పునాదులు, నిరంతర సంస్కరణలే వృద్ధికి ఆధారం



**న్యూఢిల్లీ: అక్టోబర్13 :** భారత్ ఎవరి ప్రయోజనాలకూ భంగం కలిగిస్తూ అభివృద్ధి చెందడం లేదని, ప్రపంచంతో కలిసి, ప్రపంచం కోసం ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ముందుకు సాగుతోందని, నిరంతర సంస్కరణలు వృద్ధికి దోహదపడుతున్నా యని పేర్కొన్నారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో ఆయన ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య అంతరాయాలు, కీలక సాంకేతిక పరిజ్ఞానాలు, వనరుల కోసం పోటీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ విశ్వసనీయ ఆర్థిక భాగస్వామిగా మిగతా2లో...

## ఎల్బీనగర్, హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం

తెలంగాణ అభివృద్ధికి కీలక ముందడుగు

పలు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి




## ఓటు చోరీపై
# ఐక్య పోరాటం

- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమం ఉధృతం
- ఇండియా కూటమి నేతల సమావేశంలో నిర్ణయం




**న్యూఢిల్లీ,అక్టోబర్13 :** దేశంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై పోరాటాన్ని ఉధృతం చేయాలని ఇండియా కూటమి నేతలు నిర్ణయించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమాన్ని కొనసాగించాలని స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నివాసంలో జరిగిన సమావేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాలు, పౌరసమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మిగతా2లో...

## కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- పోలీసు నియామక నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలి: కల్వకుంట్ల కవిత




## హ్యామ్ రోడ్ల పనులను
# వేగవంతం చేయాలి

నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి.. ఇంజినీరింగ్ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు




**హైదరాబాద్,అక్టోబర్13 :** రాష్ట్రంలో చేపడుతున్న హ్యామ్ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇంజినీర్స్ భవన్‌లో నిర్వహించిన సంస్థాగత బలోపేత కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో హ్యామ్ రహదారుల అభివృద్ధి పనుల పురోగతి, లక్ష్యాలు, అమలు తీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 7,448 కిలోమీటర్లకు పైగా హ్యామ్ రహదారుల నిర్మాణం చేపడుతున్నామని, ఈ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. రహదారులు కేవలం ప్రయాణ సౌకర్యాలకే పరిమితం కావని, ప్రజల జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు ఆస్పత్రులకు చేరడం, గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు అందించడం, ప్రజల రాకపోకలు సులభతరం కావడంలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు సరిగా లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు అక్కడ పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్ల నిర్మాణాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనుల వేగంతో పాటు నిర్మాణ నాణ్యతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. రహదారుల నిర్మాణ బాధ్యతలు చేపట్టిన సంస్థలతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మిగతా2లో...

## 15 ఫీచర్లతో మీసేవా ధ్రువపత్రాలు

- చినిగిపోవు.. తడిసిపోవు.. లామినేషన్ అవసరం లేదు
- కొత్త విధానాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,అక్టోబర్13 :** హైదరాబాద్ ఇకపై మీసేవ కేంద్రాల ద్వారా జారీ చేసే ధ్రువపత్రాలకు లామినేషన్ చేయించాల్సిన అవసరం లేదు. చినిగిపోకుండా, నీటితో తడిసినా త్వరగా దెబ్బతినకుండా ఉండే ప్రత్యేక మిగతా2లో...

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టే యత్నం!




## జంతర్ మంతర్‌లోకి
# సీజేపీ నేతలు

- అశుతోష్ రంకా, సౌరవ్ దాస్ సహా పలువురు కార్యకర్తల నిర్బంధం




**న్యూఢిల్లీ,అక్టోబర్13 :** దేశ రాజధాని ఢిల్లీలో దశాబ్దాలుగా నిరసనలకు వేదికగా నిలిచిన జంతర్ మంతర్‌ను ఆందోళన స్థలాల జాబితా నుంచి మిగతా2లో...

# ప్రపంచంతో కలిసి ఎదుగుతున్న భారత్

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తోందని మోదీ తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని, విదేశీ మారక నిల్వలు 700 బిలియన్ డాలర్లను దాటాయని చెప్పారు.పన్నుల విధానం, దివాలా పరిష్కార వ్యవస్థ, కార్మిక చట్టాల్లో చేపట్టిన సంస్కరణలు దేశ ఆర్థిక పటిష్ఠతకు నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో జీడీపీలో నాలుగు శాతానికి పైగా ఉన్న కరెంట్ అకౌంట్ లోటు ప్రస్తుతం సుమారు అర శాతానికి తగ్గిందని వివరించారు. అనిశ్చితులతో నిండిన ప్రపంచంలో భారత్ విశ్వసనీయత, స్థిరత్వానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు.**ఇతరులకు అవకాశాలు కల్పించడమే నిజమైన శక్తి**ఒక దేశానికి ఎంత శక్తి ఉందన్నది మాత్రమే కాకుండా, ఆ శక్తిని ఇతరులకు అవకాశాలు కల్పించేందుకు ఎలా ఉపయోగిస్తుందన్నదే ముఖ్యమని మోదీ అభిప్రాయపడ్డారు. తన అభివృద్ధి విధానాన్ని 'సాధికారత కల్పించే శక్తి'గా అభివర్ణించారు. పోటీ పడటానికే కాకుండా, ఇతరులతో కలిసి పనిచేయడానికి, ఇతరులు కూడా విజయం సాధించేలా సహకరించడానికి శక్తిని వినియోగించాలని సూచించారు. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు, అంకుర సంస్థల విస్తరణ, స్వచ్ఛ ఇంధన సామర్థ్యాలు సమ్మిళిత అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు.

డిజిటల్ గుర్తింపు, చెల్లింపులు, ప్రజా మౌలిక సదుపాయాల రంగాల్లో భారత్ సాధించిన అనుభవాన్ని ఇతర దేశాలతో, ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాలతో పంచుకుంటున్నామని చెప్పారు.**అంతర్జాతీయ సహకారానికి పిలుపు**సరఫరా వ్యవస్థలు, ఇంధనం, కీలక ఖనిజాలు, చెల్లింపుల వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞానం వంటివి అంతర్జాతీయ రాజకీయ ఒత్తిడికి సాధనాలుగా మారుతున్నాయని మోదీ హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో విశ్వసనీయ భాగస్వాములు, సంక్షోభాలను తట్టుకోగల ఆర్థిక వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు.

విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో భారత పాత్రను విస్తరించడం, అభివృద్ధి చెందుతున్న మార్కెట్లతో ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని తెలిపారు. దేశం సాధిస్తున్న పురోగతి భారతదేశానికే పరిమితం కాకుండా, ఇతర దేశాలకు సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, పరిష్కారాలను అందించే అవకాశాలను కూడా సృష్టిస్తుందని మోదీ పేర్కొన్నారు.సంస్కరణలు తప్పనిసరి పరిస్థితుల్లో చేపట్టేవి కావని, అవి తమ దృఢ విశ్వాసానికి ప్రతీకలని ప్రధాని స్పష్టం చేశారు.

# ఓటు చోరీపై ఐక్య పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, తేజస్వి యాదవ్, సుప్రియా సూలే, ఎం.ఎ. బేబీ, డి.రాజా, దీపాంకర్ భట్టాచార్య, సంజయ్ రౌత్ తదితరులు హాజరయ్యారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల హక్కుల పరిరక్షణ, నిరసనలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా పోరాడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎన్నికల వ్యవస్థను పునరుద్ధరించేందుకు చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యక్తీకరణకు వేదికగా ఉన్న జంతర్ మంతర్ వద్ద నిరసనలను అడ్డుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తామని తెలిపారు.ఎన్నికల సంఘం పనితీరుపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు.

ఓటర్ల హక్కులను కాపాడేందుకు విద్యార్థి సంఘాలు, పౌరసమాజ ప్రతినిధులు, ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. సీపీఐ నేత డి.రాజా జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా కొనసాగించా లని కోరారు. ఓటు హక్కు, రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఇండియా కూటమి నేతలు స్పష్టం చేశారు.

## రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు
# ఎసరు పెట్టే యత్నం!

**జీవో 17ను ఉపసంహరించుకోవాలి..**
**రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై లిఖితపూర్వక హామీ ఇవ్వాలి**
**బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్**

**హైదరాబాద్,అక్టోబర్13 :** రైతు డిస్కం ఏర్పాటు పేరుతో వ్యవసాయానికి అందిస్తున్న ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టే ప్రయత్నం జరుగుతున్నదని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. రైతు డిస్కం ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 17ను తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నిరంతరా యంగా 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగు తుందని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కోరారు.రైతులు, విద్యుత్ ఉద్యోగ సంఘాలు, రంగ నిపుణులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను పట్టించుకో కుండా ప్రభుత్వం ముందుకు వెళ్లడం సరికాదని హరీశ్‌రావు పేర్కొన్నారు. కొత్త డిస్కం ఏర్పాటు వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు ఏమిటో ప్రభుత్వం స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు, తక్కువ వోల్టేజీ వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త వ్యవస్థతో ఈ సమస్యలకు పరిష్కారం ఎలా లభిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కొత్త రైతు డిస్కం పరిధిలోకి 30,62,853 విద్యుత్ కనెక్షన్లను బదిలీ చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. వీటిలో 30,60,861 వ్యవసాయ కనెక్షన్లతో పాటు 512 ఎత్తిపోతల పథకాలు, మిషన్ భగీరథ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డుకు సంబంధించిన కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇంత పెద్ద వ్యవస్థను కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల నిర్వహణకు తగిన సిబ్బంది లేకపోతే తలెత్తే సమస్యలకు ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు.కొత్త డిస్కంకు విద్యుత్ కేటాయింపులపైనా హరీశ్‌రావు సందేహాలు వ్యక్తం చేశారు. థర్మల్ విద్యుత్‌లో 25 శాతం, సౌర విద్యుత్‌లో 58 శాతం, జల విద్యుత్‌లో 100 శాతం కేటాయించినట్లు పేర్కొన్నారు. సౌర విద్యుత్ ప్రధానంగా పగటిపూటే అందుబాటులో ఉంటుందని, జల విద్యుత్ ఉత్పత్తి కూడా కాలానుగుణంగా మారుతుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా ఎలా కొనసాగిస్తారని ప్రశ్నించారు.కొత్త డిస్కంకు భారీ మొత్తంలో అప్పులు, బకాయిలను బదిలీ చేయడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ ఆర్థిక స్థిరత్వానికి ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇస్తుందో వెల్లడించాలని కోరారు. అదనపు పరిపాలనా ఖర్చులు, ఉద్యోగుల బదిలీ, ఆస్తులుఅప్పుల పంపిణీపై పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. నష్టాల పేరుతో భవిష్యత్తులో రైతుల ఉచిత విద్యుత్‌పై ఆంక్షలు విధించే పరిస్థితి రాకుండా స్పష్టమైన హామీలు ఇవ్వాలని కోరారు.రైతుల అభ్యంతరాలను పరిష్కరించకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లవద్దని హరీశ్‌రావు ప్రభుత్వానికి సూచించారు. రైతు డిస్కం ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు, విద్యుత్ సరఫరా విధానం, ఆర్థిక నిర్వహణపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగింపుపై భరోసా ఇవ్వలేని పక్షంలో జీవో నంబర్ 17ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.

## ఎల్బీనగర్, హయత్‌నగర్ డబుల్ డెక్కర్
# ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం

**తెలంగాణ అభివృద్ధికి కీలక ముందడుగు**
**పలు ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



**హైదరాబాద్:అక్టోబర్13 :** రాష్ట్రాభివృద్ధికి ఊతమిచ్చే పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఆమోదం లభించడం తెలంగాణ అభివృద్ధికి కీలక ముందడుగు అని పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి కోమటిరెడ్డి భేటీ అయ్యారు. పలు కీలక ప్రాజెక్టులపై చర్చించారు.ఎన్‌హెచ్65 హైదరాబాద్ విజయవాడ మచిలీపట్నం రహదారి విస్తరణ పనులను జనవరిలో ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు కోమటిరెడ్డి తెలిపారు. కృష్ణా నదిపై సోమశిల వద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అంగీకారం తెలిపారని వెల్లడించారు. తెలంగాణలో ఐదు రోప్‌వేలు, మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి ఆమోదం లభించిందన్నారు. హైదరాబాద్‌శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌పై కొత్త సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) రూపొందించాలని ఆదేశించినట్లు చెప్పారు. 34 రహదారి పనులకు కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి (సీఆర్ఐఎఫ్) కింద నిధుల కోసం కేంద్ర అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.హైదరాబాద్‌అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనపైనా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ఎన్‌హెచ్167కెపై కృష్ణా నదికి అడ్డంగా సోమశిల నుంచి సంగమేశ్వరం వరకు నిర్మించనున్న ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి పూర్తయితే తిరుపతి వెళ్లే ప్రయాణికులకు సుమారు 80 కిలోమీటర్ల దూరం, మూడు గంటల ప్రయాణ సమయం తగ్గుతుందని వివరించారు. ఈ వంతెనతో పర్యాటక అభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాల పెరుగుదలకు దోహదం కలుగుతుందని తెలిపారు.తెలంగాణలో పర్యాటక ప్రాంతాలకు సులభంగా చేరుకునేందుకు పర్వతమాల పథకం కింద ఐదు రోప్‌వేల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. హైదరాబాద్‌లో జరగనున్న భారతీయ రహదారుల కాంగ్రెస్ (ఐఆర్సీ) కార్యక్రమానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హాజరవుతారని చెప్పారు. రాష్ట్రం లో రహదారి వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించే ందుకు ఈ సమావేశం దోహదపడుతుందని ఆశాభా వం వ్యక్తం చేశారు. ఈ భేటీలో ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, రాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్‌లోకి సీజేపీ నేతలు

(మొదటి పేజీ తరువాయి)

తొలగించిన మరుసటి రోజే సీజేపీ నేతలు అక్కడికి ప్రవేశించి నిరసన చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున జాతీయ జెండాలను చేతబూనిన కార్యకర్తలు బారికేడ్లు, గేట్లు దాటి జంతర్ మంతర్ వద్దకు చేరుకున్నారు. అయితే అక్కడ అప్పటికే మోహరించిన పోలీసులు సీజేపీ నేతలు అశుతోష్ రంకా, సౌరవ్ దాస్, అజింక్య షిండేతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. నిరసనకారులు జాతీయ జెండాలు పట్టుకుని 'భారత్ మాతాకీ జై', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అంటూ నినాదాలు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపటికే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు.**నిరసన హక్కును అడ్డుకోలేరు**జంతర్ మంతర్‌ను నిరసనల వేదికగా తొలగించడం, తమ పార్టీ నేతలను నిర్బంధించడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందించారు. జంతర్ మంతర్ కేవలం ఒక ప్రాంతం మాత్రమే కాదని, ప్రజల నిరసన హక్కుకు ప్రతీక అని పేర్కొన్నారు. అధికారికంగా నిరసన వేదికను తొలగించ వచ్చేమో కానీ, ప్రజల స్ఫూర్తిని అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు.జంతర్ మంతర్‌లోకి ప్రవేశించడాన్ని సీజేపీ నేతల విజయంగా అభివర్ణించారు. దేశంలో నియంతృత్వ ధోరణి కొనసాగుతోందని, పాలకులు నిబంధనలను విస్మరిస్తున్నారని విమర్శించారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**- పోలీసు నియామక నోటిఫికేషన్‌లో మార్పులు చేయాలి: కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్,అక్టోబర్13 :**ఏజెన్సీ ప్రాంతాల్లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎస్టీలకు దక్కాల్సిన 75 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఏడాది పోలీసు నియామక బోర్డు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో గిరిజన రిజర్వేషన్లను విస్మరించారని ఆమె ఆరోపించారు. గతంలో 2015, 2018, 2022 నియామకాల్లో ఈ రిజర్వేషన్లు అమలయ్యాయని గుర్తుచేశారు. తాజా నోటిఫికేషన్‌లో మార్పులు చేసి గిరిజన యువతకు న్యాయం చేయాలని కోరారు.ఈ నోటిఫికేషన్ వల్ల ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల గిరిజన అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని కవిత పేర్కొన్నారు. 400కు పైగా కానిస్టేబుల్ ఉద్యోగాలు గిరిజన యువతకు దక్కకుండా పోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నియామక నోటిఫికేషన్‌లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజన యువతతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# సింగరేణి లాభాల్లో కార్మికుడి వాటా రూ.1,53,912

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఏడాది పన్నుల అనంతరం రూ.1,754 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగా, అందులో 34 శాతం అంటే రూ.596 కోట్లను కార్మికులకు లాభాల వాటాగా పంపిణీ చేయనున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య కారణాలతో విధులకు దూరమైన కార్మికులు మెడికల్ బోర్డు కోసం కొత్తగూడెం వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా ఆస్పత్రుల్లో ప్రతి నెలా బోర్డు సమావేశాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 300 వారసత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులు, సంబంధిత న్యాయపరమైన ప్రక్రియలను 15 రోజుల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరోనా సమయంలో విధులకు హాజరుకాలేక ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకునే అంశాన్ని ఒక్కసారి అవకాశం కల్పించే విధానంలో పరిశీలిస్తామని వెల్లడించారు.కార్మికులకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణికి చెందిన వినియోగంలో లేని భూములను గుర్తించి, అర్హులకు ఇంటి స్థలాల పట్టాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. శిథిలావస్థకు చేరిన డీ-టైప్ క్వార్టర్ల స్థానంలో నెహ్రూ కాలనీలను నిర్మించే అంశాన్ని కూడా ప్రస్తావించారు.గనులు, ఓవర్ బర్డెన్ డంప్‌ల నుంచి వెలువడే దుమ్ము వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే సంస్థ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, ఆస్పత్రులు, ఇతర ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ పలకలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. రామగుండంలో సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు.సింగరేణి లాభాలు తగ్గడానికి గత ప్రభుత్వ హయాంలో బొగ్గు బ్లాకుల వేలంలో సంస్థ పాల్గొనకపోవడం కూడా కారణమని భట్టి విక్రమార్క ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు బొగ్గు బ్లాకులను సాధించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.సమావేశంలో మంత్రి డి.శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు, ఇంధన శాఖ ఉన్నతాధికారులు, సింగరేణి సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హ్యామ్ రోడ్ల పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్న కాంట్రాక్టర్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఒప్పందాలను రద్దు చేసి ఇతర సంస్థలకు పనులు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు.హ్యామ్ రహదారులతో పాటు గ్రామ పంచాయతీ భవనాలు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి భవనాల పనులను నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు అంకితభావంతో పనిచేసి గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారి జగదీశ్వర్‌తో పాటు పలువురు ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# 15 ఫీచర్లతో మీసేవా ధ్రువపత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

కాగితంపై వీటిని ముద్రించి అందించనున్నారు. ఇందుకోసం 15 రకాల అధునాతన భద్రతా లక్షణాలతో రూపొందించిన కొత్త విధానాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంగళవారం ప్రజాభవన్‌లో ప్రారంభించారు.నకిలీ ధ్రువపత్రాల తయారీ, అనధికారిక నకళ్లను అరికట్టడమే లక్ష్యంగా ఈ కొత్త విధానాన్ని తీసుకొచ్చినట్టు మంత్రి తెలిపారు. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన ఈ కాగితం సాధారణ వినియోగం, మడతపెట్టడం, దీర్ఘకాలం భద్రపరచడం వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుందని వివరించారు. భద్రతా కారణాల దృష్ట్యా 15 ప్రత్యేక లక్షణాలకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించడం లేదని పేర్కొన్నారు.జనన, మరణ ధ్రువపత్రాలతోపాటు విద్య, ఉద్యోగ, ఇతర అధికారిక అవసరాలకు ఉపయోగించే పత్రాలు ప్రజల జీవితాల్లో ఎంతో కీలకమని మంత్రి అన్నారు.

ఈ కొత్త విధానం ద్వారా ధ్రువపత్రాలను ఏళ్ల తరబడి మంచి స్థితిలో భద్రపరుచుకోవచ్చని, ప్రభుత్వ పత్రాలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు.

# ఈ నెల 21 నుంచి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు

- విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయంలి
- వ్యాసరచన, షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీల నిర్వహణ
- ఈ నెల 23లోగా పోటీలకు ఎంట్రీలు సమర్పించాలి
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి అక్టోబర్ 13**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దేశ శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు.

**పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు**
జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. పోలీసుల విధులు, ఆయుధాల వినియోగం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నేరాల నియంత్రణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్రపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు**
పోలీస్ సిబ్బందికి రెండు విభాగాల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు మొదటి విభాగంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, పోలీసుల జీవితాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, వాటి వ్యసనాన్ని అధిగమించే మార్గాలపై పోటీలు ఉంటాయి. ఎస్ఐ, ఆపై స్థాయి అధికారులకు రెండో విభాగంలో ప్రజల గౌరవం, ఆదరణ పొందేందుకు చేపట్టాల్సిన చర్యలు, క్షేత్రస్థాయి పోలీసింగ్‌ను బలోపేతం చేసే అంశాలపై పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**విద్యార్థులకు ప్రత్యేక పోటీలు**
12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణలో పోలీసులు, పౌరుల పాత్ర, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడం, విద్యార్థులను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. డిగ్రీ, ఉన్నత విద్య విద్యార్థులకు సామాజిక మాధ్యమాల దుర్వినియోగం నివారణలో పోలీసుల పాత్ర, తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చడంలో యువత బాధ్యత అనే అంశాలపై పోటీలు ఉంటాయని వివరించారు. వ్యాసాలు 500 పదాలకు మించకూడదని, ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి బహుమతులు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.

**షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు**
పోలీస్ అమరవీరుల త్యాగాలు, పోలీసుల విధులు, ప్రజల రక్షణలో వారి సేవలను ప్రతిబింబించేలా షార్ట్ ఫిల్మ్, ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. ఆసక్తి గల యువత, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు మూడు ఫొటోలు, మూడు నిమిషాలకు మించని లఘు చిత్రాన్ని సమర్పించవచ్చన్నారు. ఫొటోలు 10ఐ8 అంగుళాల పరిమాణంలో ఉండాలని, లఘు చిత్రాన్ని పూర్తి వివరాలతో పెన్‌డ్రైవ్‌లో అందజేయాలని సూచించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ లఘు చిత్రాలు, ఫొటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయానికి పంపించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా జిల్లా స్పెషల్ కార్యాలయంలో తమ ఎంట్రీలను సమర్పించాలని కోరారు.

**రక్తదాన శిబిరాలు, అవగాహన ర్యాలీలు**
అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబి రాలు, మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలి పారు. యువత, విద్యార్థులను ఈ కార్యక్రమాల్లో భాగస్వా ములను చేసి పోలీసుల త్యాగాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. జిల్లాలోని ప్రధాన కూడళ్లలో అమరవీరుల సంస్మరణ బ్యానర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

**అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం**
విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ఆహ్వానించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని ఎస్పీ తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**21న స్మృతి పరేడ్**
ఈ నెల 21న భూపాలపల్లి జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్మృతి పరేడ్, పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించనున్నట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# అత్యాచారం కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష

- రూ.3 వేల జరిమానా విధించిన భూపాలపల్లి కోర్టు
- నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష ఖరారు
- కేసులో సమర్థంగా పనిచేసిన పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి, అక్టోబర్ 13 :**
మానసిక వైకల్యం ఉన్న మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధిస్తూ భూపాలపల్లి ప్రధాన న్యాయమూర్తి జె. జీవన్ కుమార్ మంగళవారం తీర్పు వెలువరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం మండలవారిపేట గ్రామానికి చెందిన బండి శంకర్ (55)పై నమోదైన అత్యాచారం కేసులో నేరం రుజువు కావడంతో న్యాయస్థానం ఈ శిక్ష విధించింది.

**2021లో ఘటన.. ఐదేళ్ల తర్వాత తీర్పు**
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2021 నవంబర్ 28న మండలవారిపేట గ్రామానికి చెందిన 40 ఏళ్ల పాక్షిక వినికిడి, మాటల వైకల్యంతో పాటు మానసిక వైకల్యం ఉన్న మహిళ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన బండి శంకర్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అదే సమయంలో బాధితురాలి తల్లి ఇంటికి చేరుకోవడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి టేకుమట్ల ఎస్సై కె. రమణారెడ్డి కేసు నమోదు చేశారు. అప్పటి చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకట్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం సేకరించిన సాక్ష్యాధారాలతో న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు.

**సాక్ష్యాధారాల ఆధారంగా శిక్ష ఖరారు**
కేసు విచారణ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించి పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధించింది. కోర్టు మానిటరింగ్ ఆఫీసర్, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు పర్యవేక్షణలో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై జి. వెంకన్న, కోర్టు కానిస్టేబుళ్లు సీహెచ్. జ్యోతి, పి. శ్వేత విచారణ ప్రక్రియకు అవసరమైన సహకారం అందించారు. భరోసా లీగల్ సపోర్ట్ ఆఫీసర్ జి. రజిత బాధితురాలికి న్యాయపరమైన సహాయ సహకారాలు అందించారు.

**పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు**
కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా పనిచేసిన దర్యాప్తు అధికారులు, భూపాలపల్లి డీఎస్పీ ఎ. సంపత్ రావు, ప్రస్తుత చిట్యాల సీఐ సతీష్, ఎస్సై సురేష్, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ బి. రాజు, ఏఎస్సై జి. వెంకన్న, కోర్టు కానిస్టేబుళ్లు జ్యోతి, శ్వేత, భరోసా లీగల్ సపోర్ట్ ఆఫీసర్ రజితతో పాటు సంబంధిత పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా శ్రీవిజయదుర్గా నవరాత్రి ఉత్సవాలు

శ్రీ అన్నపూర్ణాదేవిగా ప్రత్యేక అలంకారం
విజయదుర్గా అమ్మవారి నిర్వాహకులు యెర్రా కామేష్
కొత్తగూడెం కల్చరల్ మధురబస్తీలో రాజేందర్ మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ విజయదుర్గా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా,భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా ప్రత్యేకంగా అలంకరించి,వేదమంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అన్నపూర్ణాదేవి అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు మధురబస్తీతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.అమ్మవారిని దర్శించుకుని అభిషేకం అనంతరం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి,తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సంధర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో సందడిగా మారింది.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని నిర్వాహకులు యెర్రా కామేష్ ఆకాంక్షించారు.నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.రానున్న రోజుల్లో కూడా వివిధ అలంకరణలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యడారి లక్ష్మణ్,బంటు నరేందర్,లక్కీ,నిఖిల్, జస్వంత్,దాసరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు





## షీం టీం ఆద్వర్యంలో మహిళా గ్రూపు సభ్యులకు అవగాహన సదస్సు..



**చర్చ,గోదావరిఖని:**రామగుండం సి. పి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, షీ టీమ్ ఇంచార్జి ఎస్సై లావణ్య గారి ఆధ్వర్యంలో కమాన్ పూర్ గ్రామంలో మంగళవారం ఆదివరహా మండల సమాక్య మహిళా గ్రూపు సభ్యులకు షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ విద్యార్థులు,మహిళలు తెలియని వారి పట్ల ఎలా ఉండాలో జూశీఎంశీ యాక్ట్ గురించి, సోషల్ మీడియా ప్రభావం పిల్లలపై ఎలా ఉంది, విద్యార్థుల ప్రవర్తన నియామవాలి గురించి తెలిపారు. టీనేజ్ లో జరిగే మార్పుల గురించి, మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలు, యాంటీ డ్రగ్స్ గురించి తెలిపారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిఘా ఉంటుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు . మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురైతే 1930 కి ఫోన్ చేయాలని తెలిపారు. మహిళలకు ప్రయాణ సమయం లొ ట్రావెలింగ్ సేఫ్టీ అప్ ం– ఝుటవ ాాజూజూ వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లొ ఏపియం.పద్మ , సీసీ బిక్షపతి , మల్లయ్య మరియు షీ టీమ్ సభ్యులు, మౌనిక, , సురేష్ పాల్గొన్నారు.

## కోతుల బెడద నుంచి కాపాడండి



**చర్చ:- హుస్నాబాద్:**కోతుల బెడద నుంచి తమను రక్షించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీ చిన్నారులు మంగళవారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కాలనీలో కోతులు తమపై దాడి చేస్తున్నాయని, పాఠశాలలకు వెళ్లే సమయంలో బ్యాగులు చూసి వెంటపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా సెలవుల్లోనూ బయటకు వచ్చి ఆడుకోలేకపోతున్నామని తెలిపారు. కాలనీలోని కోతులను వెంటనే పట్టించి తమకు రక్షణ కల్పించాలని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌వార్డు సెక్షన్ అధికారి గడిపే ప్రశాంత్‌కు చిన్నారులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు పూదరి రుషీకేష్, రోహన్, జక్కని రోహిత్, హర్షిత్, మోర అశ్విత్, శ్రీనిధి, రిషిక, మధుమిత, మన్వితతో పాటు కాలనీ వాసులు అయిలేని మల్లికార్జున రెడ్డి, పూదరి సంపత్ గౌడ్, సత్యనారాయణ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీపై విచారణ జరపాలి



**చర్చ:- అక్కన్నపేట్ :** సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పొందిన లబ్ధిదారుల జాబితాను బహిర్గతం చేసి, పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని బీజేవైఎం నాయకుడు కర్ణకంటి నరేష్ డిమాండ్ చేశారు.మండలంలో కొందరు సబ్సిడీ విత్తనాలను పక్కదారి పట్టిస్తూ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని, మరికొందరు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అర్హులైన రైతులకు విత్తనాలు అందకుండా పోతున్నాయని పేర్కొన్నారు. విత్తనాలు పొందిన రైతుల వివరాలు, ఒక్కొక్కరికి పంపిణీ చేసిన బ్యాగుల సంఖ్య, సాగు చేస్తున్న భూమి విస్తీర్ణంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని నరేష్ కోరారు. అనర్హులకు విత్తనాలు పంపిణీ చేసినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అర్హులైన రైతులతో కలిసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు.

## బతుకమ్మ టెండర్లపై సమగ్ర విచారణ జరపాలి



**చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకల నిర్వహణకు రూపొందించిన టెండర్ అంచనాలు, వ్యయ వివరాలను సమగ్రంగా పరిశీలించాలని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. వివిధ పనులకు ప్రతిపాదించిన ధరలు, ఆతిథ్య సంబంధిత ఖర్చుల కేటాయింపులపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాధనం వినియోగంలో పారదర్శకత పాటించాలని, సంబంధిత రికార్డులను పరిశీలించి ఏవైనా నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ అంశంపై రాష్ట్ర మున్సిపల్ శాఖ కార్యదర్శి, సీడీఎంఏకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మారపల్లి సుధాకర్, వెలుపుల రాజు, ఎలగందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి



**చర్చ:- హుస్నాబాద్:** దీపావళి సందర్భంగా తాత్కాలిక బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు అక్టోబర్ 20లోపు సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని హుస్నాబాద్ ఏసీపీ సదానందం సూచించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి లైసెన్స్ పొందిన తర్వాతే దుకాణాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. దరఖాస్తులో దుకాణం ఏర్పాటు చేసే స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు పొందుపరచాలని, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటిస్తూ అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనుమతి లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బుధవారం, అక్టోబర్ 14, 2026
నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



# ఢిల్లీ వదిలి వెళ్లొద్దు – టీ కాంగ్రెస్ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్ దేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజకీయంగా పెను దుమారం రేపుతున్నవేళ, ఢిల్లీ ఆందోళనల్లో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిరసనల తర్వాత ఢిల్లీలోనే ఉండాలని ఏఐసీసీ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ ఆదేశాలతో రాష్ట్ర నాయకత్వం అక్కడే ఉంది. దీంతో ఈ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసే దిశగా ఇండియా కూటమి అడుగులు వేస్తోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్?తో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పెద్ద సంఖ్యలో ఢిల్లీకి తరలివెళ్లారు. ఆందోళనలు మరికొన్ని రోజులు జరిగే అవకాశం ఉన్న కారణంగా వెళ్లిన వారంతా అక్కడే ఉండాలని సీఎం, పీసీసీ చీఫ్ ఆదేశించారు. మరోవైపు సోమవారం నిర్వహించిన ఇండియా కూటమి ర్యాలీలో లాఠీఛార్జ్, తొక్కిసలాట చోటు చేసుకుంది. పలువురు తెలంగాణ రాష్ట్ర నేతలు కిందపడటంతో స్వల్ప గాయాలయ్యాయి. ఢిల్లీలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు తరలివెళ్లారు. ర్యాలీకి ముందు తెలంగాణ భవన్‌లోని అంబేడ్కర్ ఆడిటోరియంలో శ్రేణులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మరో స్వాతంత్ర్య పోరాటం స్థాయిలో ఉద్యమించాలని సూచించారు. అనంతరం ఇండీకూటమి నేతృత్వంలో ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కట్టుదిట్టమైన 5 అంచెల భద్రత ఉన్నప్పటికీ ఇండియా కూటమి ఆధ్వర్యంలో కొనసాగిన నిరసన ప్రదర్శన రెండు పోలీసు బార్థండ్లను దాటుకుని ముందుకు వెళ్లింది. దీంతో అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న పోలీసులు ఒక్కసారిగా తమ లాఠీలకు పని చెప్పారు. దీంతో ఆందోళన చేస్తున్న ఇండియా కూటమి నాయకులు కార్యకర్తలు ఎక్కడికి అక్కడ పరుగులు తీయడం మొదలుపెట్టారు. దీంతో పలువురు కాంగ్రెస్ నాయకులు కింద పడడంతో వారిని తొక్కుకుంటూ వెళ్లారు. ఊపిరి ఆడని పరిస్థితుల్లో కొంతమందిని హుటాహుటిన ఆసుపత్రులకు తరలించారు. రాష్ట్రానికి చెందిన రహదారులు, భవనాల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, మరో ఇద్దరు నాయకులు తోపులాటలో కింద పడ్డారు. వెంటనే అప్రమత్తం అయిన ఎన్‌ఎస్‌యూఐ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, కిందపడ్డ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను పక్కకు తీసుకొచ్చారు. తాము మళ్లీ చెప్పేంత వరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎవరు కూడా హైదరాబాద్‌కు వెళ్లొద్దని సూచించారు.

## రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు



హైదరాబాద్, అక్టోబర్ 13: తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. రైతులకు కరెంటు, సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాగు నీరు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెట్రో టెండర్లను రద్దు చేసిందన్నారు. కొత్తగా బుల్లెట్ ట్రైన్లు తీసుకువస్తామని అంటున్నారని.. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారని తెలిపారు. అలైన్‌మెంట్ ఖరారు కాకుండా భూ సేకరణ చేస్తే చట్టవిరుద్ధమని కేంద్ర మంత్రి చెప్పారని సబిత తెలిపారు. ఏ ఉద్దేశంతో బహదూర్‌గూడ భూములను తీసుకున్నారని ప్రశ్నించారు. రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. కొండగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుమూలలా వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారని మాజీ మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి భూదాహం ఎందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్వాల్ గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రోడ్డు ఎందుకు వేస్తున్నారని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని విమర్శించారు.

## డీఎస్సీ-2008 నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పు




హైదరాబాద్, అక్టోబర్ 13: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరించింది. జీవో నంబర్ 28ను ప్రభుత్వం సవరించిన విధానాన్ని తప్పుబడుతూ హైకోర్టులో డీఎస్సీ అభ్యర్థులు, బీఈడీ అభ్యర్థులు మూడు పిటిషన్‌లను దాఖలు చేశారు. వీటిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. ఈ మూడు పిటిషన్లను డిస్మిస్ చేస్తూ తీర్పు ఇచ్చింది. 2008 డిసెంబర్ నాటి అసలు నోటిఫికేషన్ ప్రకారమే ఖాజ–2008 ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని పలువురు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. మరోవైపు నోటిఫికేషన్ విడుదలైన తరువాత జీవో నంబర్ 28ను జారీ చేసి రూల్ 7కు ప్రొవిజన్ జోడించడం సరైంది కాదని బీఈడీ అభ్యర్థులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే తెలంగాణ, ఏపీ విడిపోయిన తర్వాత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియాకాలను కొనసాగించాయని, ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు కూడా ఇచ్చాయని.. ఈ పరిస్థితుల్లో జీవో నంబర్ 28ను సవరించడం అంశంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ.. మూడు రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది.

## సైబర్ నేరగాళ్ల కొత్త ప్లాన్ – 'నో' అని రిప్లై ఇచ్చినా మీ బ్యాంకు ఖాతా ఖాళీ



హైదరాబాద్ : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. రోజుకో కొత్త రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఓటీపీలు లేకుండా, లింకులను క్లిక్ చేయకుండానే ఖాతాలోని నగదును కాజేస్తున్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచినా, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా నేరగాళ్లు రోజుకో కొత్త మార్గంలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. విదేశీ నంబర్ల నుంచి వాట్సప్‌నకు మెసేజ్‌లు పంపి, బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. బాధితులు ఓటీపీలు షేర్? చేసినా, లింక్‌లను క్లిక్ చేసినా, సైబర్ నేరగాళ్ల నుంచి వాట్సాప్? ద్వారా వచ్చిన మెసేజ్‌లకు కేవలం నో (చీశీ) అని సమాధానం ఇచ్చినా నష్టపోయే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు. ఎలా మోసాలు చేస్తున్నారంటేగుర్తుతెలియని, అంతర్జాతీయ ఫోన్? నంబర్ల నుంచి బాధితుల వాట్సప్? నంబరుకు సందేశాలు పంపుతారు. మీ బ్యాంకు ఖాతా నుంచి కొంత సొమ్ము డెబిట్ అయిందని, నేరగాళ్లు నకిలీ మెసేజ్?లు పంపుతారు. వీటిని చూసి బాధితులు ఆందోళన చెందుతారు. ఈ పరిస్థితులను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటారు. 'ఈ లావాదేవీని మీరు చేయకుంటే నో అని రిప్లై ఇవ్వండి' అని ఇంకో మెసేజ్ పెడతారు. నగదు కోల్పోయామనే బాధలో ఉన్న వ్యక్తులు, పూర్తి సమాచారం తెలుసుకోకుండా వెంటనే 'నో' అని రిప్లై ఇస్తున్నారు. దీంతో వెంటనే వారి ఖాతాలోని సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది. 'నో' అని పంపగానే లింక్‌యాక్టివేట్ఈ తరహా ఆన్‌లైన్ మోసాలను సాంకేతిక భాషలో 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్‌అటాక్' అంటారని సజ్జనార్? పేర్కొన్నారు. రెండోసారి పంపించే మెసేజ్‌లో పైకి కనిపించని (హిడెన్) లింక్స్ ఉంటాయని, వాటికి మాల్‌వేం స్క్రిప్ట్‌లు ఉంటాయన్నారు. మనం వాటికి సమాధానంగా 'నో' అని పంపిస్తే అవి యాక్టివేట్ అవుతాయని వివరించారు. ఆపై బాధితుల ఫోన్?ను నేరగాళ్లు సులువుగా హ్యాక్? చేస్తారని వెల్లడించారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును సులువుగా కాజేస్తారని పేర్కొన్నారు. "తెలియని నంబర్ల నుంచి బ్యాంకు ఖాతా సొమ్ము డెబిట్ అయ్యిందంటూ సందేశం పంపుతారు. ఒక వేళ మీరు కాకపోతే 'నో' అని రిప్లై ఇవ్వమంటారు. కంగారులో 'నో' అని రిప్లై ఇస్తే ఫోన్ హ్యాక్ చేస్తారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును ఖాళీ చేస్తారు. ఇలాంటి సందేశాలకు రిప్లై ఇవ్వొద్దు. ఆ నంబర్లను బ్లాక్ చేయాలి" – వీసీ సజ్జనర్, హైదరాబాద్ సీపీ'ఎస్, నో' సందేశాలు పంపితో బ్లాక్ చేయండిఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలియని ఫోన్ నంబర్ల నుంచి బ్యాంకులకు సంబంధించిన లావాదేవీల పేరిట సందేశాలు వస్తే అవి సైబర్ నేరగాళ్లకు సంబంధించినవి కావొచ్చని సీపీ అన్నారు. వీటికి స్పందించకపోవడమే మేలని సూచించారు. 'ఎస్, నో' వంటి పదాలను పంపే సంబంధిత నంబర్లను బ్లాక్ చేయాలని చెప్పారు. అనుమానం ఉంటే అధికారిక కస్టమర్ కేర్ నంబరుకు ఫోన్ చేసి పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలన్నారు. మోసపోయినట్టు గుర్తిస్తే 1930 నంబరుకు కాల్? చేయాలని లేదా ఛఎఎవతీఛతీఱఎవ.స్త్రశీజ.ఱఅ లో గంట వ్యవధిలోపు ఫిర్యాదు చేయాలని వివరించారు.

## మరో రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు




హైదరాబాద్:తెలంగాణలో ఈనెల 15 నుంచి 18 తేదీల మధ్యలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడనున్నట్లు వెల్లడించింది. దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమలో కూడా వర్షాలు కురిసే అవకాశమున్నట్లు స్పష్టం చేసింది. అత్యంత పొదుపుగా వాడుకోండిఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర పరిస్థితులు నెలకొన్నందున జల, ఇంధన వనరులను అత్యంత పొదుపుగా వాడుకోవాలని రైతులకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్?నినో నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీఎస్ సంజయ్ జాజు రైతులు, కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోమంచి నీటి ఎద్దడి, ఆహార ధాన్యాలు, పశువులకు దాణా కొరత ఎదుర్కోవడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. యాసంగిలో వరి, పత్తి పంటలకు దూరంగా ఉండాలని ఆరుతడి, తక్కువ సమయంలో పండే పంటలు పండించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు. 20 శాతం లోటు వర్షపాతంగత వర్షాకాలంతో పోల్చితే ఈసారి సుమారు 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. కృష్ణా బేసిన్?లో 270 టీఎంసీల్లో కేవలం 80 టీఎంసీలు గోదావరి బేసిన్‌లో 150 టీఎంసీల్లో 100 టీఎంసీలే వచ్చాయన్నారు. వ్యవసాయానికి నీరిచ్చే పరిస్థితి లేదని రానున్న 10 నెలలు తాగునీటి సరఫరాకే ప్రాధాన్యమిస్తామన్నారు. విద్యుత్ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ దేశంలో ఎక్కడా అందుబాటులో లేదని రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక సీఎస్ నవీన్ మిత్తల్ పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 25 శాతం విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతోందన్నారు. మరోవైపు రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం పెరుగుతోందన్నారు.

## తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్.. డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం




ఢిల్లీ, అక్టోబరు 13 : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి (మంగళవారం) ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తెలంగాణలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై మాట్లాడారు. ఎల్బీనగర్ – హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు. కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన ప్రతిపాదనకు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు. ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో చీꁱ 167ఎపై తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు అనుసంధానం జరిగితే, రవాణా వ్యవస్థ, పర్యాటకం మెరుగుపడనుందని కోమటిరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ – శ్రీశైలం చీꁱ 765పై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడంపై నూతన డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు కేంద్రమంత్రి ఆదేశించారు. పర్వతమాల పథకం ద్వారా తెలంగాణకు 5 రోప్‌వేలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. హైదరాబాద్ – అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. సేతు బంధన్ పథకం ద్వారా 3 ఆర్‌ఓబీలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. తెలంగాణలో 34 పనులకు సీఆర్‌ఐఎఫ్ నిధులను మంజూరు చేయాలని కోమటిరెడ్డి కోరగా కేంద్ర అధికారులను నితిన్ గడ్కరీ ఆదేశించారు. పుల్లూరు – అలంపూర్ – జట్రపోలు – పెంట్లవెల్లి – కొల్లాపూర్ – లింగాల – అచ్చంపేట – డిండి – దేవరకొండ – మల్లేపల్లి – నల్గొండ రాష్ట్ర హైవేలను జాతీయ హైవేలుగా మార్చాలని కోమటిరెడ్డి కోరడంతో సానుకూలంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.

## పత్తి ధర పైపైకి..కేసముద్రంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.9,111



కేసముద్రం(మహబుబాబాద్): పత్తి సీజన్ ఆరంభంలోనే ధరలు ఎగబాకుతున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సోమవారం పత్తి గరిష్ఠంగా క్వింటాకు రూ.9111 ధర నమోదు కావ డం విశేషం. ఈ మార్కెట్‌కు 30 మంది రైతులు 75 బస్తాల్లో పత్తి తీసుకురాగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ–నామ్) విధానంలోని 'ఈ–వేలం'లో పత్తి క్వింటాకు గరిష్ఠంగా రూ.9111, కనిష్ఠంగా రూ.5611, సగటున రూ.9011 ధరల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌కు గత వారం రోజులుగా పత్తి రాబడు లు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈనెల ఆరంభం నుంచి నిన్నటి వరకు పత్తి సగటు ధర రూ.8200 నుంచి రూ.8700 మధ్యనే ఉండ గా.. తాజాగా రూ.9011 నమోదు కావడం గమనార్హం. గతేడాది ఇదే సమయంలో పత్తి రూ.7400 నుంచి రూ.7600 మధ్యనే ఉండగా ఆ సమయంలో భారత పత్తి సంస్థ(సీసీఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) రూ.8110తో రైతుల పత్తిని కొనుగోలు చేశారు. ఉండడంతో సీసీఐ కొనుగోళ్లు ఈసారి ఉండే అవకాశం కనిపించడంలేదు.

## రైతు డిస్కమ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం జీవో 17 జారీ



హైదరాబాద్ :తెలంగాణలో రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కమ్' ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 17పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను దూరం చేసే కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, రైతుల అభ్యంతరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని హరీశ్ విమర్శించారు. "రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనం. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, అన్నదాత మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర?" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ జీవో ప్రకారం 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 ఎత్తిపోతల పథకాలతో పాటు ఎవీఔూాదీ, మిషన్ భగీరథ కనెక్షన్లు కలిపి మొత్తం 30,62,853 కనెక్షన్లను కొత్త డిస్కమ్‌కు బదిలీ చేస్తున్నారని హరీశ్ రావు తెలిపారు. ఇంత పెద్ద వ్యవస్థను కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు. కొత్త డిస్కమ్‌కు కేవలం 25 శాతం థర్మల్ విద్యుత్‌ను కేటాయించి, 58 శాతం సౌర, మిగిలింది జల విద్యుత్‌పై ఆధారపడటం అవివేకమన్నారు. సౌర విద్యుత్ పగలు మాత్రమే అందుబాటులో ఉంటుందని, జల విద్యుత్ ఏడాదిలో మూడు, నాలుగు నెలలే లభిస్తుందని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమవుతుందని సందేహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడే సంస్థపై అప్పులు, బకాయిల భారం మోపడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కొత్త సంస్థలను ఏర్పాటు చేస్తే రైతుల కరెంట్ కష్టాలు తీరవని, వెంటనే జీవో 17ను వెనక్కి తీసుకుని, ఉచిత విద్యుత్ కొనసాగింపుపై రాతపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం,
అక్టోబర్ 14, 2026



## మెరికల్లాంటి కొత్త నాయకత్వం తయారు చేస్తా: విజయసాయి రెడ్డి




**విశాఖపట్నం, అక్టోబరు 13 :** నూతన పార్టీ ఏర్పాటుపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. విజయదశమి నాడు కొత్త పార్టీ వివరాలను వెల్లడిస్తానని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్టు పెట్టారు. తన పార్టీ పేరు, జెండా, అజెండా ఈ పవిత్ర దసరా పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయని స్పష్టం చేశారు. విజయదశమికి కొత్త పార్టీ ప్రకటిస్తానని పేర్కొన్నారు.తాను పార్టీ పెడుతున్నానని తెలిసి కొంతమంది తనపై విమర్శలు చేస్తున్నారని విజయసాయి రెడ్డి అన్నారు. వారు తనపై చేస్తున్న చౌకబారు ప్రచారాలకు ఎలాంటి విలువ ఉండదని చెప్పుకొచ్చారు. ఏపీలో రెండు కుటుంబ పార్టీలమీద తిరుగుబాటుగా, ప్రతి ఒక్క నియోజకవర్గంలోనూ మెరికల్లాంటి నాయకత్వం తయారు చేస్తానని తెలిపారు. మరోసారి చెబుతున్నా... బాల్‌థాక్రే పాత్ర అని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

## ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశాం: పవన్ కల్యాణ్

**నెల్లూరు జిల్లా, అక్టోబరు 13**
నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ఝఝఅ ఝశ్రీఝఅ) వ్యాఖ్యానించారు. ఆత్మకూరులో నూతన బైపాస్ రోడ్డును వర్చువల్‌గా పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. రూ. 8.91 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారితో పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.మంత్రి ఆనం చొరవతో ఈ బైపాస్ రోడ్డు అభివృద్ధి చెందింది.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఈ బైపాస్ రోడ్డు అభివృద్ధి చెందిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ముంబై జాతీయ రహదారి



నుంచి ఆత్మకూరు పట్టణానికి బైపాస్ రోడ్డును అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రెండున్నర కిలోమీటర్ల మేర బైపాస్ రహదారిని నిర్మిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

నెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా మారుస్తాం: కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా మార్చాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు. మినీబైపాస్ రోడ్డులో ఐకానిక్ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడారు. నుడా ఆధ్వర్యంలో 105 అడుగుల ఎత్తుండే అతిపొడవైన స్థంభంపై జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని కోటంరెడ్డి చెప్పారు. స్వాతంత్ర సమరయోధులు, దండి పోరాట యాత్రల చిత్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించానెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా రు. నెల్లూరుకు మహానగరాల నుంచి యాత్రి కులు వచ్చేంతగా సుందరంగా తీర్చిదిద్దుతు న్నామని తెలిపారు. 'ఐ లవ్ నెల్లూరు'.. అనే నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

## అమరావతిలో మరో కీలక అడుగు – క్వాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు శంకుస్థాపన

**అమరావతి:** అమరావతి క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ శంకుస్థాపన చేశారు. అత్యాధునిక క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా రాజధాని ప్రాంతంలో సుమారు 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.గ్లోబల్ టెక్ హబ్‌గా మరో అడుగు : అమరావతిని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా మరో భారీ అడుగు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఉద్దండరాయునిపాలెంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న క్వాంటం వ్యాలీ 11 ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఐకానిక్ ట్విన్ టవర్స్



పనులకు మంత్రి పి. నారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. మొత్తం 37,48,847 చదరపు అడుగుల విస్తీర్ణంతో కలిగిన ఈ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్నారు.క్వాంటం వ్యాలీలో మొత్తం ఎనిమిది టవర్లను నిర్మించాలని తలపెట్టామని, అందులో భాగంగానే ఈ మొదటి రెండు టవర్ల నిర్మాణం ప్రారంభమైందని వివరించారు. రక్షణ, వైద్యం, బ్యాంకింగ్ రంగాలతో పాటు ప్రకృతి వైపరీత్యాల నష్ట నివారణలో క్వాంటం కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు."అమరావతి రాజధాని ప్రాంతంలోని 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్ట్ కోసం 50 ఎకరాల భూమిని కేటాయించి, ఎనిమిది టవర్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ప్రణాళిక రూపొందించారు. అదే సమయంలో, క్వాంటం వ్యాలీ మిషన్ నిర్వహణ కోసం ఒక భవన నిర్మాణం విజయవంతంగా సాగుతోంది. ఇది పూర్తయ్యాక, అక్కడ మిషన్‌కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయవచ్చు. మొత్తం ఎనిమిది భవనాలకు సంబంధించిన నమూనాలు (డిజైన్లు) సిద్ధం చేశాం. వాటిలో రెండింటికి ఈ రోజు శంకుస్థాపన జరిగింది" – పి.నారాయణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిఎక్స్? ద్వారా తెలిపిన విషయం : గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల కొంత అంతరాయం కలిగింది. ప్రస్తుతం పనులు వేగవంతం అయ్యాయి. ప్రతి రెండు నెలలకు ఆరు అంతస్తుల చొప్పున నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ ఎక్స్? ద్వారా తెలిపారు. అసెంబ్లీ, హైకోర్టు పునాది పనులతో పాటు ప్రజాప్రతినిధుల నివాసాల నిర్మాణాలు కూడా చివరి దశకు చేరాయని, నవంబర్ 11 తర్వాత వీటి ప్రారంభోత్సవాలు వరుసగా ఉంటాయని మంత్రి ప్రకటించారు.

## శ్రీశైలంకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు.. తెలుగు రాష్ట్రాలకే గర్వకారణం

**అమరావతి, అక్టోబర్ 13:**




శ్రీశైలం ప్రాజెక్టుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కడం తెలుగు రాష్ట్రాలకే గర్వకారణమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందిస్తున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు శ్రీశైలం అని తెలిపారు. దశాబ్దాలుగా లక్షలాది ప్రజల తాగునీటి, సాగునీటి అవసరాలను శ్రీశైలం జలాశయం తీరుస్తోందని చెప్పారు. భారీ వరదలను తట్టుకున్న శ్రీశైలం డ్యామ్ నిర్మాణ పటిష్ఠతకు అంతర్జాతీయ గుర్తింపు దక్కడం ఆనందదాయకమన్నారు.సీఎం చంద్రబాబు ముందుచూపుతో పట్టిసీమ ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వల్ల రాయలసీమకు శ్రీశైలం జలాల వినియోగంలో ఎంతో ప్రయోజనం కలిగిందని మంత్రి వెల్లడించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు 500 టీఎంసీల నీటిని అందించడంతో శ్రీశైలం జలాలను రాయలసీమ అవసరాలకు వినియోగించుకునేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. కృష్ణా డెల్టా రైతులకు నీరందిస్తూనే రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలకు శ్రీశైలం జలాశయం అండగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. జలవనరుల సమర్థ వినియోగం, ప్రజల అవసరాలకు ప్రాధాన్యమివ్వడంలో చంద్రబాబు దూరదృష్టి స్పష్టమవుతోందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇంజినీరింగ్ పటిష్ఠత, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, బహుముఖ ప్రయోజనాలకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు నిదర్శనమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై ఎస్ఈసీ ఏం చెప్పారంటే



**అమరావతి, అక్టోబర్ 13:**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కీలక సమావేశం నిర్వహించామని ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. రాష్ట్రంలోని 20 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు గాను, ఒక్క పార్టీ మినహా మిగతా 19 పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజయరయ్యారని చెప్పారు. సంబంధిత విభాగాల నుంచి గెజిట్ నోటిఫికేషన్ రావాలని, ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం తెలిపిన తరువాతే నోటిఫికేషన్ గురించి ఆలోచిస్తామని తెలిపారు. కుల ధృవీకరణ పత్రాలు, నేటివిటీ (నివాస) సర్టిఫికెట్లను త్వరగా జారీ చేయాలని రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేశాయన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే మద్యం ప్రవాహాన్ని కంట్రోల్ చేయాలని ఎన్నికల సంఘానికి సూచించారని చెప్పారు.పండుగ రోజులను బట్టి ఎన్నికల షెడ్యూల్ లేదా తేదీలను పరిశీలించాలని రాజకీయ పార్టీల కోరాయని ఎస్ఈసీ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, నామినేషన్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని అభ్యర్థన వచ్చిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు పకడ్బందీగా సీసీటీవీ (జజుఎ) కవరేజ్ ఏర్పాటు చేయాలని కోరారని అన్నారు.సమస్యాత్మక, అతి సమస్యాత్మక, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారని అనిల్ చంద్ర తెలిపారు. పత్రాలను తీసుకోవాలంటూ రాజకీయ పార్టీలు చేసిన విజ్ఞప్తిని కన్సిడర్ చేస్తామని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు – అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ

**విజయవాడ:**
విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఇవాళ మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దేవి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.అన్నపూర్ణాదేవి అలంకారం విశిష్టత: అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఉపనిషత్తులు చెబుతున్నాయి. అన్నం సర్వజీవనాధారం, అన్నం లేనిదే జీవులకు మనుగడ లేదు. సకల జీవులకు అన్నం ప్రసాదించే దేవత అన్నపూర్ణాదేవి. తన ఎడమ చేతిలోని బంగారు పాత్రలో ఉన్న అమృతాన్నం, వజ్రాలు పొదిగిన గరిటతో తన భర్త అయిన ఈశ్వరునికి భిక్షగా అమ్మవారు అందించే



అంశం అద్భుతం. సర్వపుణ్య ప్రదాయకం. లోకంలో జీవుల ఆకలిని తీర్చడం కన్నా మిన్న ఏదీ లేదు. ఈ అలంకారంలోని దుర్గమ్మను దర్శించుకుంటే ఇతరులకు సైతం అన్నదానం చేసే సౌభాగ్యాన్ని పొందుతారనేది ప్రతీతి. దుర్గమ్మకు ద్వారకా తిరుమల సారె: ద్వారకా తిరుమల దేవస్థానం నుంచి ఆలయ ఈవో త్రినాథరావు, పాలకమండలి సభ్యులు దుర్గమ్మకు సారె సమర్పించారు. ఈ క్రమంలో వారికి దుర్గామల్లేశ్వరస్వామి దేవ స్థానం ప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.మరోవైపు అన్నపూర్ణదేవి అలంకరణలోని దుర్గమ్మను దర్శకుడు బోయపాటి శ్రీను దర్శించుకున్నారు. జగన్మాత దర్శనం కోసం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని, భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని బోయపాటి అన్నారు. దసరా అంటే బెజవాడ కనకదుర్గమ్మ తల్లి అని చెప్పుకునేలా భవిష్యత్?లోనూ ఈ వైభవం కొనసాగాలని ఆకాంక్షించారు. ఇంత చక్కగా ఏర్పాట్లు చేసిన ఆలయ యంత్రాంగాన్ని అభినందించారు. ఉత్సవాలకు తరలివస్తున్న భక్తులకు లైన్లలో వాటర్ బాటిళ్లు అందిస్తూ, పారిశుధ్య సేవలందిస్తున్న పీహెచ్‌ఎఫ్ఏ సేవలనూ ఆయన ప్రశంసించారు.

## ఐదేళ్ల బాలుడి కిడ్నాప్ – ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**తూర్పుగోదావరి జిలా:** ఐదేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను అనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనపర్తి శివారులో గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్న రాసూరు బ్రహ్మరాజు–పద్మ దంపతుల చిన్న కుమారుడు కృష్ణ (5) గత నెల 23న అనపర్తి ఐఎల్‌టీడీ సెంటర్ వద్ద అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు అదే రోజు రాత్రి అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 5 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు.సాంకేతిక ఆధారాల సహాయంతో పరిశీలిస్తూ దాదాపు 15 రోజుల పాటు శ్రమించి బాలుడు పిఠాపురంలో ఉన్నట్లు గుర్తించారు. ద్వారపూడికి చెందిన ఇందుగమల్లి కుమారి, పిఠాపురం ఇందిరానగర్‌కు చెందిన మోర్తా నాగార్జున, కోరుకొండకు చెందిన పాత నేరస్థుడు, రౌడీషీటర్ ఏడిద విజయ్‌కుమార్ కలిసి ఈ కిడ్నాప్‌నకు పాల్పడినట్లు డీఎస్పీ విద్య చెప్పారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు పిఠాపురం ఇందిరానగర్‌లోని నాగార్జున ఇంటిపై దాడి చేసి బాలుడిని




సురక్షితంగా రక్షించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసులను డీఎస్పీ విద్య అభినందించారు.'ఇబ్బందుల కారణంగా ద్వారపూడికి చెందిన కుమారి, పిఠాపురం వాసి నాగార్జున, విజయ్‌లతో కలిసి పిల్లలను కిడ్నాప్ చేశారు. హైదరాబాద్, ముంబై వంటి నగరాల్లో బిక్షాటన ముఠాలకు విక్రయించి డబ్బు సంపాదించాలని పథకం పన్నారు. పథకం ప్రకారమే అనపర్తి శివారు గుడారాల వద్ద ఒంటరిగా ఆడుకుంటున్న అయిదేళ్ల బాలుడు కృష్ణను కిడ్నాప్ చేసి పిఠాపురంలోని నాగార్జున ఇంట్లో, కొద్దిరోజులు విజయ్ ఇంట్లో మారుస్తూ దాచారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో మా టీం బాలుడిని సురక్షితంగా రక్షించింది

## 'గ్రూప్-1' అప్పీళ్లపై తీర్పు రిజర్వ్




**అమరావతి:** వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్–1 జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలను నిర్ధారిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయస్థానం ప్రకటించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేశ్, జస్టిస్ హరిహరనాథ శర్మ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. గ్రూప్–1 జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని నిర్ధారించడంతో పాటు పరీక్షను రద్దు చేసి తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చిలో 13న తీర్పు ఇచ్చారు. దీన్ని సవాల్ చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు, పొందనివారు వేర్వేరుగా ధర్మాసనం ముందు అప్పీళ్లు దాఖలు చేశారు. వాస్తవాలు తేల్చేందుకు హైకోర్టు సీఐడీ డీజీ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసింది. అక్రమాలు, ఫోర్జరీ ఆరోపణలపై దర్యాప్తు పూర్తి చేసి సిట్ తుది నివేదిక దాఖలు చేసింది.

# త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం చట్ట విరుద్ధమా అలా భావించేవారందరూ దేశద్రోహులే

కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మంగళవారం మోదీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు చేశారు. "జంతర్ మంతర్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేయడం చట్ట ఉల్లంఘన అని భావించేవారు అందరూ దేశద్రోహులే"నని అన్నారు. సీజేపీకి చెందిన అశుతోష్ రంకా, సౌరవ్ దాస్, అజింక్య శిందేలను పోలీసులు అదుపులోకి తీసుకొని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో ఆయన మోదీ ప్రభుత్వంపై ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశారు."మా బృందం ఈ ఉదయం జంతర్ మంతర్ వద్దకు వెళ్లి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసింది. వారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంతకీ మన జాతీయ జెండా ఎగురవేయడం ఎప్పుడు చట్ట ఉల్లంఘనగా మారింది? జంతర్ మంతర్? వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం చట్ట ఉల్లంఘన అని ఎవరైనా భావిస్తే, వారు దేశద్రో హులు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు అరెస్ట్ అయిన సౌరవ్ దాస్, అశుతోష్ రంగా, అజింక్య శిందే సహా ఇతరులపై కేసులు నమోదు చేస్తే, దానిపై కఠిన చర్యలు తీసుకో వాలి. మన జాతీయ



జెండాను ఎగురవేసిన ందుకు ఒకరిని ఎలా అరెస్టు చేస్తారు ఇది ఎలాంటి దేశం ఇది ఎలాంటి పాలన"- అభిజీత్ దీప్కే, సీజేపీ వ్యవస్థాపకుడుఇంతకీ ఏం జరిగిం దికాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కోకన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్? రాంకాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. దీనిపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, అజింక్య షిండేతో పాటు తమ బృందానికి చెందిన పలువురు సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రం ఖండించారు. ఈ సందర్భంగా సీజేపీ సభ్యులు 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేశారు.ఎఫ్ఐఆర్ నమోదుసీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా సోమవారం ఇండియా కూటమి చేపట్టిన ర్యాలీకి సంబంధించి ఢిల్లీ పోలీసులు రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. బారాఖంబా రోడ్డు, తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్లలో రెండు కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. ర్యాలీ సమయంలో బారికేడ్లను ధ్వంసం చేయడం, రోడ్లపై గ్రాఫిటీ గీయడం వంటి ఆరోపణలకు సంబంధించి కేసులు నమోదు చేశారు. ఇండియా కూటమి ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని పోలీసులు పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా కొందరు ప్రతిపక్ష నేతలు ఓ మినీ ట్రక్కు సాయంతో పోలీసు బారికేడ్లను ధ్వంసం చేశారని ఎఫ్?ఐఆర్?లో పేర్కొన్నారు. అటు ఆందోళనలు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మోహరించిన బలగాల గడువును పొడిగించాలని కేంద్రాన్ని ఢిల్లీ పోలీసులు కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం మోహరించిన 273 కంపెనీల సీఏపీఎఫ్? బలగాల గడువును అక్టోబర్ 20 వరకు పొడిగించాలని కోరారు. జంతర్ మంతర్, ఈసీ కార్యాలయం, పార్లమెంట్ భవనం, ఇండియా గేట్ వంటి కీలకమైన, సున్నితమైన ప్రాంతాల్లో నిరసనలు జరిగే అవకాశముండటంతో ముందస్తు జాగ్రత్త చర్యలు అవసరమని పోలీసులు భావిస్తున్నారు.భద్రత కట్టుదిట్టంఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో అవకతవకలు జరిగాయంటూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా పలు సంస్థలు నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో అధికారులు ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతలను కాపాడేందుకు నగరవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బందిని మోహరించారు. కానీ ప్రజల ప్రతిఘటనను రద్దు చేయలేరని వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ట్యాగ్ చేస్తూ 'మీరు ఈ ప్రతిఘటనను రద్దు చేయలేరు' అని పేర్కొన్నారు.

## డ్రగ్స్ అమ్మడాన్ని ప్రశ్నించిన పర్వీందర్.. ఫేస్‌బుక్ లైవ్ స్ట్రీమింగ్‌లోనే కాల్చివేత



**చండీఘడ్:** డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న పర్వీందర్ సింగ్అలియాస్ జోటాను కాల్చి చంపారు. మెడికల్ షాపుల్లో డ్రగ్స్ ను అక్రమంగా అమ్ముతున్నట్లు ఓ వీడియో తీస్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగింది. మానస పట్టణంలోని ఓ కెమిస్ట్ షాపు వద్ద ఆ షాపు ఓనర్ అతన్ని కాల్చేశాడు. అయితే ఈ ఘటన మొత్తం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ అయ్యింది. పర్వీందర్‌తో ఉన్న మరో నలుగురికి బుల్లెట్ గాయాలు అయ్యాయని పోలీసులు చెప్పారు. కొన్ని రకాల డ్రగ్స్‌ను అమ్మడాన్ని వ్యతిరేకిస్తూ కెమిస్ట్ షాపు ఓనర్‌తో జోటా ఘర్షణ పడ్డారు. ఆ సమయంలో జరుగుతున్న వాగ్వాదాన్ని అతను రికార్డు చేశాడు. అయితే ఆ సమయంలోనే ఆ షాపు ఓనర్ అతన్ని షూట్ చేశాడు.జోటా ఫేస్‌బుక్ పేజీలో 5.48 నిమిషాల లైవ్ వీడియోను స్ట్రీమింగ్ చేశారు. కెమిస్ట్ షాపు ఓనర్ పిస్తోల్‌ను బయటకు తీశాడని లైవ్‌లో చెబుతున్న సమయంలోనే అతన్ని షూట్ చేశాడు.మానస పట్టణంలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. కానీ జోటా మాత్రం మృతిచెందినట్లు డాక్టర్లు చెప్పారు. పర్వీందర్‌కు మూడు బుల్లెట్ గాయాలు అయినట్లు ఆస్పత్రి డాక్టర్ గుర్మెయిల్ సింగ్ తెలిపారు. రెండు కడుపులో, ఒకటి తొడలో దిగినట్లు చెప్పారు.

## కేంద్ర బలగాలను ఈ నెల 20 వరకు ఉపసంహరించొద్దు

ఆందోళనలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్ర సాయుధ పోలీసు బలగాల లను ఇప్పుడే ఉససంహరించవద్దని, కేంద్ర బలగాల మోహరింపును ఈ నెల 20 వరకు పొడిగించాలని ఢిల్లీ పోలీసులు కోరారు. ఈ మేరకు కేంద్ర హోంశాఖ కి లేఖ రాశారు. ఈ విషయాన్ని ఢిల్లీ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు.ఆందోళనలు పెరిగే అవకాశం ఉందనే నిఘావర్గాల సమాచారం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటంతోపాటు ఉద్రిక్తతలకు తావులేకుండా ఉండేందుకే గడువు పెంచాలని కోరినట్లు చెప్పారు. కాగా ప్రస్తుతం విధుల్లో ఉన్న 273 కంపెనీల బలగాల మోహరింపు గడువు ముగిసింది. మరోవైపు జంతర్‌మంతర్, ఎన్నికల సంఘం కార్యాలయం, పార్లమెంట్ హౌస్, ఇండియా గేట్ వంటి ప్రాంతాల్లో నిరసనలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది.ఈ 273 సీఏపీఎఫ్ కంపెనీల మోహరింపును పొడిగించాలని పోలీసులు తమ లేఖలో పేర్కొన్నారు.




నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో మొత్తం 301 కంపెనీల సీఏపీఎఫ్ బలగాలకు అనుమతి లభించింది. అక్టోబర్ 6న 221 కంపెనీలకు, 8న మరో 80 కంపెనీలకు ఆమోదం తెలపడంతో ఆ కంపెనీలు విధుల్లో పాల్గొన్నాయి. అదనంగా మంజూరైన 80 బలగాల్లో 28 సోమవారం నాటికి ఢిల్లీకి చేరుకోలేదు.

## భారత ఆర్థిక వృద్ధిరేటు చైనా కంటే మెరుగ్గా ఉంది

**న్యూఢిల్లీ:** భారతదేశ ఆర్థిక వృద్ధిరేటు చైనా కంటే మెరుగ్గా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. ఢిల్లీలో బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ, ప్రస్తుతం భారత ఆర్థిక వృద్ధిరేటు 7 శాతంగా ఉందని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెట్టుబడులకు భారత్ సరైన గమ్యస్థానం అవుతుందని, డిజిటల్ నైపుణ్యాలు భారత్?కు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తాయని అన్నారు.సాధికారతకు శక్తి అనే దృక్పథంతో తాను బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్?కు వచ్చానని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. అధికారం ఎవరి చేతిలో ఉందనేది ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనం కోసం దానిని ఎలా వినియోగిస్తున్నారనేదే అసలు ప్రశ్న అని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, డేటా, జ్ఞానం, ఆవిష్కరణలు శక్తి వనరులుగా ఆవిర్భవించాయని, లక్షలాది మందికి అవకాశాలు కల్పించడానికి వాటిని ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. తొలిసారిగా ఈ



ఫోరమ్‌ను భారత్‌లో నిర్వహించాలన్న నిర్ణయాన్ని మోదీ స్వాగతించారు. "ఏటా ఈ ఫోరమ్‌లో మనం ఆర్థిక వ్యవస్థ, ఇంధనం మొదలైన వాటి గురించి చర్చిస్తాం. తొలిసారిగా ఇది భారత్?లో జరుగుతోంది. మైఖేల్ బ్లూమ్‌బెర్గ్ సరైన సమయంలో, సరైన ప్రదేశాన్ని ఎంచుకున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు.అందరికీ సాంకేతిక పురోగతి!సాంకేతిక పురోగతి వల్ల కలిగే ప్రయోజనాలు సమాజంలోని విస్తృత వర్గాలకు చేరాల్సిన అవసరం ఉందని మోదీ అన్నారు. అధికారం కొద్దిమంది చేతిలో కేంద్రీకృతం కాకుండా, ప్రజలకు సాధికారత కల్పించేందుకు దానిని ఎలా ఉపయోగించాలనే దానిపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. "సరైన ప్రశ్న ఏమిటంటే, ఈ శక్తిని ఎలా వినియోగిస్తున్నారు? సాంకేతికత కేవలం కొద్దిమందికి మాత్రమే ప్రయోజనకరంగా ఉంటుందా? లేదా కోట్లాది మందికి అవకాశాలు సృష్టిస్తుందా? జ్ఞానం కొద్దిమంది బలంగానే మిగిలిపోతుందా లేక అందరికీ సాధికారత కల్పిస్తుందా? అనేది. మన ఆలోచనా దృక్పథంలో మార్పు అవసరం. నియంత్రణ కంటే సాధికారతకు, పోటీ కంటే సహకారానికి, వ్యక్తిగత విజయం కంటే ఇతరులు విజయం సాధించడంలో సహాయపడడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. జ్ఞానం, ధనం, అధికారాన్ని ఒక ఉన్నత లక్ష్యం కోసం ఉపయోగించాలనే భావన భారతదేశానికి కొత్తేమీ కాదు. అధికారం నిజమైన విలువ దాని వినియోగ విధానంలోనే ఉంటుంది. నేటి కాలంలో ఈ తత్వాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. మన వేల ఏళ్ల సంప్రదాయం ఇదే మనకు నేర్పింది. దీనిని మేము ఆచరణ ద్వారా నిరూపించామని" ప్రధాని మోదీ అన్నారు.మనం నేను చెబుతున్నాను" అని అన్నారు. "మన దేశంలో ఒక వీధి వ్యాపారి, ఒక కారు షోరూమ్? వేర్వేరు రకాల వ్యాపారాలు చేస్తుంటారు. వేర్వేరు స్థాయిల్లో వీరు పనిచేస్తారు. భారతదేశంలో ఇద్దరూ ఒక డిజిటల్ చెల్లింపు వేదికలను ఉయోగిస్తారు. ఇదే సమ్మిళిత సాంకేతిక శక్తి" అని అన్నారు.

## 'చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారు'- హూతీల దాడులపై ట్రంప్ ఫైర్

**అమెరికా:** సౌదీ అరేబియాపై యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారులు వరుస దాడులకు పాల్పడుతుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. హూతీలు చాలా దారుణంగా వ్యవహరిస్తున్నారని, వారి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.హూతీలపై అమెరికా ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ, వారు చాలా దారుణంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అమెరికా మధ్యంతర ఎన్నికల నేపథ్యంలోనే హూతీల దాడులు పెరిగాయా అని విలేకరులు ప్రశ్నించగా, ఎన్నికలపై ఈ పరిణామాల ప్రభావం ఎలా ఉంటుందో తనకు తెలియదని చెప్పారు. ఆ అంశాన్ని తాను పరిగణనలోకి తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇరాన్ అణ్వాయుధ సామర్థ్యంపై ట్రంప్ మరోసారి తన వైఖరిని



పునరుద్ఘాటించారు. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదని, ఆ దేశం అణుబాంబును తయారు చేసుకోకుండా చూస్తామని వ్యాఖ్యానించారు. అదే సమయంలో హూతీల దాడులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.సౌదీకి అండగా అమెరికాసౌదీ అరేబియాలోని కీలక విమానాశ్రయాలపై ఇటీవల దాడులు జరగడం ప్రాంతీయ భద్రతపై ఆందోళనలను పెంచింది. ముఖ్యంగా రియాద్‌లోని కింగ్ ఖాలిద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని లక్ష్యంగా చేసుకున్న దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో హూతీలకు వ్యతిరేకంగా సౌదీ అరేబియా చేపట్టే సైనిక చర్యల్లో అమెరికా తదుపరి చర్యలపై ఆసక్తి నెలకొంది. ఇదిలా ఉండగా శనివారం వైట్?హౌస్?లో మీడియాతో మాట్లాడిన ట్రంప్, రియాద్? విమానాశ్రయంపై జరిగిన తాజా దాడి గురించి తమకు సమాచారం అందిందని తెలిపారు. దీనిపై నిర్ణయం తీసుకునే ముందు పరిస్థితులను సమీక్షిస్తామని చెప్పారు. అయితే అమెరికా ఎలాంటి చర్యలు చేపడుతుందనే విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. దీంతో అమెరికా నేరుగా సైనిక చర్యలకు దిగుతుందా లేక సౌదీకి ఇతర మార్గాల్లో సహకరిస్తుందా? అనేది వేచి చూడాలి.రెండు క్షిపణులను అడ్డుకున్న సౌదీ దళాలుమరోవైపు, ఖమీస్ ముషైత్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని హూతీలు ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు మంగళవారం వెల్లడించాయి. ఈ విషయాన్ని సంకీర్ణ దళాల అధికార ప్రతినిధి తుర్కీ అల్ మాలికీ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రకటించారు. హూతీ మిలీషియా ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకుని ధ్వంసం చేసినట్లు తెలిపారు. అంతకుముందు ఖమీస్ ముషైత్ గవర్నరేట్ పరిధిలోముప్పు పొంచి ఉందని సౌదీ పౌర రక్షణ విభాగం ప్రజలను అప్రమత్తం చేసింది. సురక్షితం కాదని ఆరోపిస్తూ, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, ప్రయాణికులు ఆ దేశ విమానాశ్రయాలకు విమానాలను నడపవద్దని హూతీలు హెచ్చరించారు. అయితే, మక్కా, మదీనా పవిత్ర నగరాలకు సంబంధించిన విమానాశ్రయాలు, గగనతలానికి మినహాయింపు ఇచ్చినట్లు వారి ప్రకటనలో పేర్కొన్నారు.

## గుజరాత్ మాజీ మంత్రి హత్య కేసు.. సుప్రీంకోర్టు కీలక నిర్ణయం




**గుజరాత్ :** గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్ పాండ్యా హత్య కేసు దోషి మోహమ్మద్ అస్గర్ అలీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఇప్పటికే జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న అస్గర్ అలీ.. ముందస్తు విడుదల కోసం దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. అలీ క్షమాభిక్ష అభ్యర్థనను గుజరాత్ ప్రభుత్వం ఇప్పటికే తిరస్కరించడంతో.. ఈ అంశంపై తదుపరి విచారణ అక్కర్లేదని స్పష్టం చేసింది.అయితే.. ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టులో సవాలు చేసుకునే స్వేచ్ఛ దోషికి ఉందని పేర్కొంటూ.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ముందస్తు విడుదలపై 6 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గత జులైలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది గుజరాత్ హైకోర్టు. అయితే ప్రభుత్వం ఆ అభ్యర్థనను తిరస్కరించింది.

## పేపర్ లీక్స్‌కు పరిష్కారం అదే.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనీ




**న్యూఢిల్లీ:** ప్రశ్న పత్రాల లీకేజీ ఉదంతాలపై ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు నందన్ నీలేకని తాజాగా స్పందించారు. చివరి నిమిషంలో పేపర్ సెట్టింగ్, కంప్యూట ర్ ఆధారిత టెస్టింగ్ సెంటర్స్‌తో పరీక్షను నిర్వహించవచ్చని అన్నారు. ప్రశ్న పత్రంపై ఆధారపడాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పరీక్ష విధానంలో మార్పులతో ఈ సమస్యకు పరిష్కారించవచ్చని సూచించారు.పరీక్షల నిర్వహణకు ఏదోక ప్రశ్నపత్రంపై ఆధాపడే బదులు భారీ సంఖ్యలో వివిధ రకాల ప్రశ్నలు ఉండే ఓ క్వశ్చన్ బ్యాంక్‌ను సిద్ధం చేయాలని ఆయన సూచించారు. వాటి నుంచి చివరి నిమిషంలో ప్రశ్నపత్రం సిద్ధం చేసి విద్యార్థులకు అందించాలని అన్నారు. దీంతో, ప్రశ్నపత్రాన్ని ముందుగానే సిద్ధం చేయాల్సిన అవసరం తప్పిపోతుందని చెప్పారు. 'ప్రశ్న పత్రం ఉందంటే దాన్ని విక్రయించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించే వారు ఉంటారు' అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ సమస్య పరిష్కారానికి కంప్యూటర్ ఆధారిత పరీక్షా విధానం వైపు మళ్లాలని సూచించారు. ఇందుకోసం పరీక్షా కేంద్రాల నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించాలని ఆయన సూచించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 1.5 లక్షల కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష రాసే సదుపాయం ఉందని అన్నారు. కూడా కేంద్రం దృష్టి పెట్టింది.

## జ్ఞానేశ్ కుమార్ భద్రత భారీగా పెంపు- CECని తొలగించాలంటూ సుప్రీంలో పిటిషన్

**న్యూఢిల్లీ:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఇండీ కూటమి ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జ్ఞానేశ్ కుమార్ భద్రతను 'ం' కేటగిరీని మరింత పటిష్టం చేసేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ అదనపు రిజర్వ్ సిబ్బందిని మోహరించింది. ఢిల్లీలోని న్యూ మోతీ బాగ్ కాలనీలోని జ్ఞానేశ్ కుమార్ నివాసంతో పాటు కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం, ఆయన వ్యక్తిగత భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఈ అదనపు సిబ్బందిని మోహరించినట్లు అధికారులు వెల్లడించారు. అదనపు రిజర్వ్ సిబ్బంది సంఖ్యను పెంచాలన్న ఆదేశాల మేరకు అక్టోబర్ 7న ఈ అదనపు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.అయితే, జ్ఞానేశ్? కుమార్‌కు ఇప్పటికే దేశంలోనే అత్యున్నత




స్థాయి భద్రతలో రెండోదైన 'ం' స్థాయి భద్రతను కల్పిస్తున్నారు. దీనికంటే ఉన్నత స్థాయి భద్రత కేవలం ప్రధానమంత్రి, వారి కుటుంబ సభ్యులకు కల్పించే 'స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్' ) మాత్రమే ఉంటుంది. అయితే, తాజా నిర్ణయం ఆయన ప్రస్తుత భద్రతా స్థాయిని పెంచడం కాదని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుత 'ం' భద్రతలో ఎలాంటి మార్పు లేదని, కేవలం ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బగత్త చర్యగా రిజర్వ్ విభాగం నుంచి అదనపు సిబ్బందిని మోహరించామని పేర్కొన్నారు. "ప్రస్తుత భద్రతా పరిస్థితులు, ముప్పు అంచనాల ఆధారంగా రిజర్వ్‌లో ఉన్న అదనపు సిబ్బందిని వినియోగించుకోవడం మాత్రమే దీని ఉద్దేశం. ముప్పు స్థాయిని బట్టి అవసరమైనప్పుడు రిజర్వ్ సిబ్బందిని మోహరిస్తాం." అని వర్గాలు తెలిపాయి.ఇదిలా ఉండగా, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (జజుజ) జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ఇద్దరు కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి నియామకాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీంతో పాటు 2023 నియామక చట్టంపైనా పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిషనర్లను ఎంపిక చేసే కమిటీ నుంచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని తప్పించడాన్ని ప్రశ్నించారు.

# సంపాదకీయం




## ఎస్‌సిలకు రాజకీయ ప్రాతినిధ్యమేదీ?

షెడ్యూల్డ్ కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు, సమాన ప్రాతినిధ్యం, ఆర్థిక స్వావలంబన ఎప్పుడు? దశాబ్దాల సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలి! రోస్టర్‌లో పారదర్శకత, చట్టసభల్లో ప్రాతినిధ్యం, ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులకు రక్షణ, నిరుద్యోగులకు రూ. 12 లక్షల ఆర్థిక సహాయం తక్షణ అవసరం. భారత రాజ్యాంగం సమానత్వం, సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారతకు హామీ ఇచ్చింది. అయినప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా షెడ్యూల్డ్ కులాల ప్రజలు విద్య, ఉద్యోగం, ఉపాధి, భూమి, గృహవసతి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకుండా కేవలం ఉపవర్గీకరణపైనే చర్చను పరిమితం చేయడం సమగ్ర సామాజిక న్యాయానికి సరిపోదు. షెడ్యూల్డ్ కులాల్లోని వివిధ ఉపకులాల మధ్య విద్య, ఉద్యోగాలు, ఆర్థిక వనరులు, సంక్షేమ పథకాల ప్రయోజనాల విషయంలో అసమానతలు ఉన్నాయనే అంశాన్ని విస్మరించలేం. అయితే, ఒక వర్గానికి న్యాయం చేసే క్రమంలో మరో వర్గానికి అన్యాయం జరగకూడదు. ఉపవర్గీకరణ అమలులో విశ్వసనీయమైన గణాంకాలు, ఉద్యోగ ప్రాతినిధ్యం, విద్యా స్థితి, ప్రభుత్వ ప్రయోజనాల అందుబాటు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అన్ని ఉపకులాల హక్కులను కాపాడుతూ, ఐక్యతను బలోపేతం చేసే విధానాలను ప్రభుత్వం రూపొందించాలి. షెడ్యూల్డ్ కులాల జనాభాకు అనుగుణంగా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను సమీక్షించాలన్న డిమాండ్‌కు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. జనాభా గణాంకాలు, సామాజిక వెనుకబాటుతనం, అవకాశాల్లో ప్రాతినిధ్యం, రాజ్యాంగ నిబంధనలు, న్యాయస్థానాల మార్గదర్శకాల ఆధారంగా రిజర్వేషన్ల పెంపుపై స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి. రిజర్వేషన్లు కేవలం సంఖ్యలు కావు; తరతరాలుగా అవకాశాలకు దూరమైన కుటుంబాలకు అభివృద్ధి మార్గాన్ని చూపే సాధనాలు. రోస్టర్ విధానంలో జరిగే పొరపాట్లు అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను దూరం చేయకూడదు. ప్రభుత్వ శాఖల వారీగా రోస్టర్ రిజిస్టర్లు, భర్తీ చేసిన పోస్టులు, ఖాళీలు, బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను బహిరంగపరచాలి. స్వతంత్ర సమీక్షలు నిర్వహించి, అభ్యంతరాలు తెలిపే అవకాశం కల్పించాలి. ఏ ఉపకులానికీ అన్యాయం జరగకుండా చట్టబద్ధమైన, పారదర్శకమైన విధానాన్ని అమలు చేయాలి. షెడ్యూల్డ్ కులాల సమస్యలకు పరిష్కారాలు రావాలంటే వారి గొంతుక చట్టసభల్లో బలంగా వినిపించాలి. రిజర్వుడు స్థానాల పెంపు, నియోజకవర్గాల పునర్విభజన, వివిధ ఉపకులాలకు రాజకీయ అవకాశాలు వంటి అంశాలపై రాజ్యాంగబద్ధమైన చర్చ జరగాలి. రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కమిటీలు, విధాన నిర్ణయ సంస్థల్లో షెడ్యూల్డ్ కులాల నాయకులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.ఎస్‌సి అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రయోజనం చేకూర్చాలి. నిధుల మళ్లింపు జరుగుతోందనే ఆరోపణలు ఉంటే వాటిపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలి. బడ్జెట్ కేటాయింపులు, నిధుల విడుదల, ఖర్చులు, మిగులు మొత్తాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. విద్య, ఆరోగ్యం, వసతి, నైపుణ్య శిక్షణ, గృహవసతి, స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చి సామాజిక ఆడిట్ నిర్వహించాలి. షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించకపోవడంతోపాటు, స్వయం ఉపాధి ప్రారంభించడానికి అవసరమైన పెట్టుబడి కూడా అందుబాటులో ఉండటం లేదు. దళిత బంధు, అంబేద్కర్ అభయహస్తం వంటి పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు ప్రకటించిన ప్రయోజనాలు అందుతున్నాయా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టం చేయాలి. పెండింగ్ దరఖాస్తులను సమీక్షించి, నిబంధనల ప్రకారం నిధులు విడుదల చేయాలి.ప్రత్యేకంగా నిరుద్యోగ షెడ్యూల్డ్ కులాల యువతను గుర్తించి, అర్హత ప్రమాణాలతో రూ.12 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే సమగ్ర స్వయం ఉపాధి పథకాన్ని ప్రభుత్వం రూపొందించాలి. సబ్సిడీ, బ్యాంకు రుణం, నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సహకారాన్ని సమన్వయం చేయాలి. యువతను రుణభారంలోకి నెట్టకుండా, స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా సహకరించాలి. ఒక యువకుడు వ్యాపారవేత్తగా ఎదిగితే తన కుటుంబాన్ని ఆదుకోవడంతోపాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించగలడు. షెడ్యూల్డ్ కులాల ఆర్థిక అభివృద్ధికి ఎస్‌సి కార్పొరేషన్ కీలక సాధనంగా మారాలి. కార్పొరేషన్‌కు తగిన బడ్జెట్ కేటాయించి, పెండింగ్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి. రుణాలు, సబ్సిడీలు, స్వయం ఉపాధి పథకాలను సమర్థంగా అమలు చేయాలి. వ్యాపారాల స్థాపన నుంచి మార్కెటింగ్ వరకు లబ్ధిదారులకు సహకారం అందించాలి. కార్పొరేషన్‌ను కేవలం రుణాల పంపిణీ సంస్థగా కాకుండా, ఆర్థిక స్వావలంబనకు కేంద్రంగా అభివృద్ధి చేయాలి.షెడ్యూల్డ్ కులాల సమస్యలకు ఉపవర్గీకరణ ఒక్కటే సంపూర్ణ పరిష్కారం కాదు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లపై సమగ్ర పరిశీలన, రోస్టర్‌లో పారదర్శకత, చట్టసభల్లో ప్రాతినిధ్యం, సబ్‌ప్లాన్ నిధుల రక్షణ, నిరుద్యోగులకు రూ. 12లక్షల ఆర్థిక సహాయం, ఎస్‌సి కార్పొరేషన్ పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రకటించాలి. ప్రతి అంశానికి బడ్జెట్, బాధ్యత వహించే శాఖ, అమలు గడువు నిర్ణయించి ఆరు నెలలకోసారి పురోగతి నివేదిక విడుదల చేయాలి. ఎవరి హక్కులను హరించడం కాదు, ప్రతి షెడ్యూల్డ్ కులానికి న్యాయం జరగాలి, ప్రతి నిరుద్యోగికి అవకాశం కలగాలి, ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత లభించాలి. సామాజిక న్యాయం ఎన్నికల హామీగా మిగిలిపోకూడదు. ప్రభుత్వాలు ప్రకటనలకు పరిమితం కాకుండా ఆచరణలో ఫలితాలు చూపించాలి. షెడ్యూల్డ్ కులాల ఆత్మగౌరవం, అభివృద్ధి, భవిష్యత్తు కోసం ఇప్పటికైనా చిత్తశుద్ధితో ముందడుగు వేయాలి.

# ‘జ్ఞానేశ్’కు రక్ష! నిరసనలపై కక్ష!

దేశం లోని పౌరులందరికీ శాంతియుతంగా సమావేశాలు జరిపించుకోవడం, స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను, నిరసనలు తెలియజేయడం తదితర హక్కులను ప్రాథమిక హక్కులుగా భారత రాజ్యాంగం హామీ ఇస్తోంది. ఈ ప్రాథమిక హక్కుల్లో ఏ ఒక్కదానిని అణచివేసినా, అది ప్రజాస్వామ్యాన్నే ఉక్కుపాదంతో అణగదొక్కినట్టు అవుతుంది. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని విదేశీ శక్తుల ఏజెంట్లుగా, దేశద్రోహులుగా చిత్రిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా, ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో, పోలీసుల అత్యుత్సాహం ద్వారా ఈ హక్కులను నిర్భయంగా అణగదొక్కుతుండడం ఆందోళన కలిగిస్తోంది. సర్‌కు, సిఇసికి వ్యతిరేకంగా యువజన, విద్యార్థి సంఘాలైన సిజెపి, ఎఐఎస్ఎ, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ వంటి సంస్థలు అక్టోబర్ 10న శాంతియుత నిరసనకు పిలుపు ఇవ్వగా, ఈ సందర్భంగా ప్రజల సమావేశాలపైన, ప్రయాణాలపైన ఎలాంటి మినహాయింపులు లేని సంపూర్ణ నిషేధాన్ని విధించడానికి అనుమతించలేమని అక్టోబర్ 9న సుప్రీం కోర్టు స్పష్టం చేసినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. మెట్రో స్టేషన్లను మూసివేసి రైళ్లను రద్దు చేశారు. కొన్ని రైళ్లను మధ్యలోనే ఆపేశారు.ప్రముఖ రాజకీయ నేతలు, మాజీ ముఖ్యమంత్రులు, పాత్రికేయులు, కార్యకర్తలు, విద్యావేత్తలు, న్యాయవాదులపై దాడులు చేసి వేలాది మందిని నిర్బంధించారు. ఢిల్లీ కంటే పారిస్‌లో మెట్రోస్టేషన్లు ఎక్కువగా ఉన్నప్పటికీ అక్టోబర్ 6న 56,000 మందికిపైగా నిరసన నిర్వహించగా కేవలం ఆరు మెట్రోస్టేషన్లను మాత్రమే అక్కడి ప్రభుత్వం మూసివేసింది. కానీ ఢిల్లీలో మాత్రం మొదట 57 మెట్రో స్టేషన్లను మూసివేయగా, సుప్రీం కోర్టు ఆదేశాలతో ఆ సంఖ్యను తరువాత 45 కి తగ్గించింది. ఢిల్లీ లోని ప్రధాన ప్రాంతంలో పోలీస్ సిబ్బంది గుర్తింపు బ్యాడ్జీలు ధరించకపోవడం వీడియోలో స్పష్టంగా కనిపించింది. అక్టోబర్ 10 శనివారం ఢిల్లీలో జరిగిన దుర్ఘటనలు, జులైలో యువ నిరసనకారులపై పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహాన్ని మరోసారి గుర్తుకు తెచ్చాయి. జులైలో యువ నిరసన కారులపై



సాగించిన దమనకాండకు వీడియో ఆధారాలు ఉన్నప్పటికీ నెలలు గడిచినా ఆ చట్ట విరుద్ధ చర్యలకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం కానీ, సుప్రీం కోర్టు కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కోట్లాది మంది భారతీయుల ఓటు హక్కులను చట్ట విరుద్ధంగా తొలగించారనే ఆరోపణలపై ఎన్నికల సంఘాన్ని, ఎన్నికల కమిషన్ చీఫ్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను జవాబుదారీగా నిలబెట్టడానికి బదులు, బిజెపితోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయనను సమర్థించడానికి, రక్షించడానికే ప్రయత్నిస్తున్నాయి. ఈమేరకు అధికార యంత్రాంగాన్ని, బలప్రయోగ అధికారాలను ఉపయోగిస్తున్నాయి.ఇదంతా చూస్తుంటే జ్ఞానేశ్ కుమార్‌కు బిజెపితో ఉన్న సంబంధం, ఇతర రాజకీయ పార్టీలతో ఆయనకు ఉన్న సంబంధాల కంటే భిన్నంగా ఉందనే అనుమానం కలుగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరసనలు సహజం. అలాంటి నిరసనలు ఢిల్లీలో జరిగినప్పుడు ప్రజల రాకపోకలకు, రవాణాకు, ఇంటర్నెట్ సేవలకు అనవసరమైన ఆటంకాలు కలిగించకుండా చట్టబద్ధంగా అధికారులు వ్యవహరించాలి. కానీ అలా ఏం జరగలేదు. ప్రజలను అణచివేయడానికి ఎన్ని ఆంక్షలు విధించినా ప్రజాస్వామ్యం కోసం వారి ఆకాంక్షలను పూర్తిగా తొలగించలేరు. ఈ ప్రయత్నాలన్నీ రాజకీయ అభద్రతా భావానికి, తమ పాలనపై ఉన్న అనిశ్చితికి సంకేతాలుగా నిలుస్తాయి. పూలను కోసినంత మాత్రాన వసంతాన్ని ఆపలేనట్టే, ప్రజల గొంతునొక్కినంత మాత్రాన స్వేచ్ఛ కోసం వారి పోరాటాన్ని ఆపలేరు. ఉద్యమాల చరిత్రను పరిశీలిస్తే 2011లో ఈజిప్టు లోని తహ్రీర్ స్కేర్ ఉద్యమం. ఆక్కుపై వాల్‌స్ట్రీట్ ఉద్యమం, పారిస్ కమ్యూన్, పెట్రోగ్రాడ్ సోవియెట్లు, ఇవీ కొన్ని ఉదాహరణలు, మనదేశంలో కూడా ఇటీవల ప్రధాన నిరసన ఉద్యమాలు జరిగాయి. పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ పౌరుల నమోదు పట్టికలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక షాహీన్‌బాగ్ నిరసన ధర్నా, 202021లో ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన రైతుల ఉద్యమం, వామపక్ష నాయకత్వంలో కార్మికులు, రైతులు చేపట్టిన మహాపడావ్, కిసాన్ లాంగ్ మార్చ్ వంటి ఉద్యమాలను పేర్కొనవచ్చు. 2023 నవంబర్‌లో జరిగిన మహాపడావ్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల రాజధానుల్లో కార్మికులు, రైతులు మూడు రోజులపాటు ధర్నాలు నిర్వహిస్తూ వీధుల్లో పోరాటం చేశారు.ఇదిలా ఉండగా ఢిల్లీ లోని జంతర్‌మంతర్ ఇక ఏమాత్రం నిరసన ప్రదర్శనలకు వేదిక కాదని, ఢిల్లీ పోలీసులు వెల్లడించారు. ఈమేరకు జంతర్ మంతర్‌ను డీనోటిఫై చేస్తూ ప్రకటన విడుదల చేశారు. జంతర్ మంతర్‌కు బదులుగా మరో మూడు ప్రత్యామ్నాయ ప్రాంతాలను సూచించారు. దీనిపై కాక్రోచ్ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని మండిపడింది. ప్రభుత్వం అధికారిక ప్రజావేదికలను మూసివేసినప్పుడు ప్రతిఘటన కొత్త ప్రదేశాలను సృష్టిస్తుంది. ప్రజలు తమ హక్కుల కోసం పోరాడడానికి కొత్త మార్గాలను, కొత్త వేదికలను సృష్టించుకుంటారు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను కాపాడాలని సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలకు మోడీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం తన బాధ్యత. అలాగే ప్రభుత్వ నిరంకుశత్వాన్ని అడ్డుకోవడానికి సుప్రీం కోర్టు తన విధులను సమర్థంగా నిర్వహించాలి. సుప్రీం కోర్టు ఆదివారం ఇచ్చిన ఆదేశాల ప్రకారం నిరసనలు జరిగినప్పుడు పోలీసులు అత్యుత్సాహంతో దమనకాండ సాగించకుండా సంయమనం పాటించడం అవసరం.

# దేశ చరిత్రలో మరో చీకటి అధ్యాయం



– రక్షక భటుల అతిచర్యకు చెంపపెట్టు ఈ రకమైన విచక్షణారహిత అణచివేత వైఖరిపై దేశ అత్యున్నత న్యాయస్థానం స్పందించిన తీరు ప్రాధాన్యత సంతరించుకుంది. జస్టిస్ బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం ‘నిరసనకారులపై జరిగిన ఘటనలను తేలికగా తీసుకోం’ అని తేల్చిచెప్పడం రక్షక భటుల నిరంకుశత్వానికి లభించిన తొలి చెంపపెట్టు. ఏకంగా సుప్రీం కోర్టు పరిసరాల్లోనూ సెక్షన్ 144 (బిఎన్ఎస్ఎస్ 163) విధించి, విధులకు హాజరయ్యే న్యాయవాదులను సైతం భయభ్రాంతులకు గురిచేయడం యంత్రాంగాల నియంత్రణ లేని అధికార దాహానికి అద్దం పడుతోంది. కోర్టు తక్షణమే స్పందించి చట్టవిరుద్ధ నిర్బంధాలపై పూర్తి స్థాయి నివేదిక కోరడం, సేవలను పునరుద్ధరించాలని సూచించడం రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవ్యవస్థ ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది.ఢిల్లీ పీఠం నుండి వీధుల వరకు.. చరిత్ర పునరావృతం తథ్యం! ‘ఢిల్లీ పీఠం నుండి ఢిల్లీ వీధుల వరకు’ సాగుతున్న ఈ ఘర్షణ కేవలం రెండు వర్గాల మధ్య పోరాటం కాదు; ఇది నిరంకుశత్వానికి, ప్రజాస్వామ్య స్ఫూర్తికి మధ్య జరుగుతున్న చారిత్రక యుద్ధం. అధికార పీఠంపై కూర్చున్న ప్రధాని మోడీ ప్రభుత్వం ఏ రకమైన అణచివేత వైఖరిని అవలంబిస్తోందో, అదే ఢిల్లీ వీధుల్లో సామాన్య పౌరుల తీవ్ర నిరసనల రూపంలో బట్టబయలవుతోంది. గతంలో 1974లో ఇందిరా గాంధీ తన అధికార మదంతో పౌర హక్కులను తొక్కిపట్టినప్పుడు, ఇదే ఢిల్లీ వీధుల నుంచి ఎగిసిపడిన ప్రజాస్వామ్య తిరుగుబాటు ఆమె సింహాసనాన్ని ఎలా కూకటివేళ్లతో కూల్చివేసిందో మోడీ సర్కార్ చరిత్ర పుటలు తిరగేసి చూసుకోవాలి. పౌరుల సహనానికి కూడా సరిహద్దులు ఉంటాయని పాలకులు గుర్తించాలి.ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలి.. పాలకులారా అప్రమత్తం! రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలు తాత్కాలికం, కానీ ప్రజలు, వారికి రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులు శాశ్వతం. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సింది పోయి, రక్షణ వ్యవస్థలను ఆయుధాలుగా మార్చుకుని పౌరులను భయభ్రాంతులకు గురిచేసే ఏ ప్రభుత్వమూ చరిత్రలో శాశ్వతంగా నిలవలేదు. అధికార గర్వంతో విర్రవీగుతూ పౌర సమాజం గొంతు నొక్కే ప్రయత్నాలు చేస్తే, దేశప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇప్పటికైనా అప్రకటిత ఎమర్జెన్సీ వైఖరిని వీడి, పౌరుల రాజ్యాంగ హక్కులను పునరుద్ధరించకపోతే చరిత్ర ఇందిరా గాంధీని ఎలా క్షమించలేదో, నేటి పాలకులను కూడా అదే బోనులో నిలబెడుతుంది!

దేశ రాజధాని ఢిల్లీ సుల్తానుల ఏలుబడిలోనో, లేక బ్రిటిషు దొరల అణచివేత పాలనలోనో లేదు; అది రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్వతంత్ర భారత ప్రజాస్వామ్యంలో ఉందనే ప్రాథమిక నిజాన్ని నేటి పాలకులు పూర్తిగా మరచిపోయినట్లున్నారు. సమకాలీన భారత రాజకీయ యవనికపై చోటుచేసుకుంటున్న పరిణామాలు, ప్రత్యేకించి దేశ రాజధాని ఢిల్లీ వీధుల్లో విరుచుకుపడుతున్న ఆంక్షల పర్వం స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అత్యంత హేయమైన, చీకటి అధ్యాయాన్ని ఆవిష్కరిస్తున్నాయి. గతంలో ఇందిరా గాంధీ స్వయంకృతాపరాధంతో దేశంపై రుద్దిన ఎమర్జెన్సీ కాలపు నల్లటి రోజులను, నేడు ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పునరావృతం చేస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. నాటి ఇందిరమ్మ నిరంకుశత్వానికి, నేటి మోడీ సర్కార్ అణచివేత ధోరణికి మధ్య ఎలాంటి తేడా లేకపోగా, మరింత ఆధునిక సాంకేతిక రూపాలతో పౌర హక్కుల గొంతును దారుణంగా నలిపివేస్తున్నారు.శాంతియుతంగా నిరసన తెలిపే పౌరులను, హక్కుల ప్రచారకర్తలను, రాజ్యాంగాన్ని రక్షించాల్సిన న్యాయవాదులను వారి నివాసాల నుంచే దొంగల్లా అదుపులోకి తీసుకోవడం ఏ రకమైన ప్రజాస్వామ్య సంప్రదాయం? ‘శాంతి భద్రతల పరిరక్షణ’ అనే బూటకపు సాకు చూపి, ప్రజలు తమ నిరసనను వ్యక్తం చేయకుండా ముందస్తు నిర్బంధాలు చేపట్టడం ప్రభుత్వ అధికార గర్వానికి, నిరంకుశత్వానికి పరాకాష్ట. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 పౌరులకు ప్రసాదించిన ప్రాథమిక భావప్రకటన స్వేచ్ఛను, శాంతియుతంగా సమావేశమయ్యే హక్కును కాగితాలకే పరిమితం చేస్తూ, పోలీసు యంత్రాంగాన్ని సొంత అజెండా కోసం వాడుకోవడం అత్యంత గర్హనీయం. జంతర్ మంతర్ వంటి నిర్దేశిత నిరసన ప్రాంతాలకు కిలోమీటర్ల దూరంలో ఉన్న నివాసాల్లోకి చొరబడి అరెస్టులు చేయడం ప్రభుత్వ భయానికి స్పష్టమైన నిదర్శనం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే గొంతుకలను భద్రతా కారణాల ముసుగులో తొక్కిపెట్టాలని చూడటం పాలకులు తమ బలహీనతను బయటపెట్టుకోవడమే తప్ప మరొకటి కాదు.డిజిటల్ నిర్బంధం.. నయా శతాబ్దపు పశుబలం ఒకప్పుడు వార్తాపత్రికల ముద్రణను నిలిపివేసి, ప్రసార సాధనాలపై సెన్సార్‌షిప్ విధించి సమాచార రవాణాను ఆపేసిన నిర్బంధ ధోరణిని నేడు ‘డిజిటల్ బంద్’ రూపంలో కొత్తగా అమలు చేస్తున్నారు. జన్‌పథ్, కర్తవ్యపథ్ వంటి కీలక ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను అర్ధాంతరంగా నిలిపివేయడం, నగరంలోని దాదాపు 57 ప్రధాన మెట్రో స్టేషన్లను ఏకపక్షంగా మూసివేసి లక్షలాది మంది సామాన్య ప్రజల నిత్యజీవితాన్ని స్తంభింపజేయడం పాలకుల పశుబలానికి నిదర్శనం. విమర్శలను ఎదుర్కొనే ధైర్యం లేక, ప్రభుత్వం చేతికి మట్టి అంటుతుందనే భయంతో నగరంలో డిజిటల్ కమ్యూనికేషన్‌ను స్తంభింపజేయడం కేవలం సమాచారాన్ని నిలిపివేయడం కాదు; పౌరుల జీవనోపాధిని, స్వేచ్ఛాయుత జీవనాన్ని బందీ చేయడమే. ఆధునిక యుగంలో ఇంటర్నెట్ ఆపివేయడం పౌరుల ప్రాథమిక సమాచార హక్కుపై పాలకుల సర్జికల్ స్ట్రైక్ లాంటిది.సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

## అన్నపూర్ణాదేవిగా కనకదుర్గమ్మ- చంద్రఘంటగా భ్రమరాంబిక- ఈ రూపాల వెనుకున్న విశేషాలివే!



పరమేశ్వరుని శక్తి స్వరూపమే జగన్మాత! ఆదిపరాశక్తి ఆరాధనకు విశిష్టమైన శరన్నవరాత్రులు! రోజుకో అవతారంలో భక్తులను అనుగ్రహించనున్న దుర్గాదేవి! నవరాత్రులలో మూడో రోజు ఇంద్రకీలాద్రిపై అన్నపూర్ణాదేవిగా దర్శనమివ్వనున్న దుర్గమ్మ! శ్రీశైలంలో చంద్రఘంట అలంకారంలో అనుగ్రహించనున్న భ్రమరాంబిక!రాక్షస సంహారం కోసం వెలసిన నవరూపాలదేవతలు భండాసురుడనే రాక్షసుని బారి నుంచి రక్షించమని ప్రార్థిస్తూ ఆ మహాశక్తి కోసం ఒక యజ్ఞాన్ని ప్రారంభించారు. ఆ యజ్ఞగుండంలో వారి వారి శరీరభాగాలు ఖండించి ఆహుతి చేయగా ఆ జగన్మాత కోటి సూర్యకాంతులతో ప్రత్యక్షమయింది. అప్పుడు ఆ తల్లి దేవతలకు అభయమిచ్చి భండాసురుని సంహరించింది. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జగన్మాత ఒక్కోరోజు ఒక్కో రాక్షసుని సంహరించి సాగింది. ఆ ఆదిశక్తి నుంచి ప్రకటితమైన వివిధ శక్తులను ఆరాధించడానికే ఉద్దేశించినవే ఈ నవరాత్రులు. ఆది పరాశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా చివరి రోజు విజయదశమిగా జరుపుకుంటాం.

అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ! చంద్రఘంట అలంకారంలో భ్రమరాంబిక దేవి

ఇక దేవి నవరాత్రులలో మూడో రోజు బెజవాడ దుర్గమ్మ అన్నపూర్ణాదేవిగా దర్శనమివ్వనున్నారు. శ్రీశైలంలో చంద్రఘంట అలంకారంలో భ్రమరాంబిక దేవి అనుగ్రహించనున్నారు. ఈ సందర్భంగా ఈ రెండు అవతారాల విశిష్టత తెలుసుకుందాం.

### అన్నపూర్ణాదేవి అలంకారం విశిష్టత

శరన్నవరాత్రులలో మూడవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తారు. ప్రతి జీవికి జీవనాధారం ఆహారం. అన్నపూర్ణాదేవి సకల జీవరాశులకు ఆహారాన్ని అందించే దేవత. అన్నం పరబ్రహ్మ స్వరూపం! మానవాళికిన్నిది అన్నపూర్ణాదేవిని ఈ శరన్నవరాత్రులలో పూజిస్తే అన్నానికి లోటుండదు.

### ఏ రంగు వస్త్రం? ఏ పూలు? ఏ ప్రసాదం?

ఈ రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి లేత పసుపు రంగు వస్త్రాన్ని సమర్పించాలి. తెల్ల చామంతులతో అమ్మను పూజించాలి. అమ్మవారికి నైవేద్యంగా ఈ రోజు అల్లం గారెలు సమర్పించాలి.

### ఈ రోజు పఠించాల్సిన శ్లోకం

నిత్యానందకరీ వరాభయకరీ సౌందర్య రత్నాకరీ నిర్ధూతాఖిల ఘోర పావనకరీ ప్రత్యక్ష మాహేశ్వరీ ।ప్రాలేయాచల వంశ పావనకరీ కాశీపురాధీశ్వరీభిక్షాం దేహి కృపావలంబనకరీ మాతాన్న పూర్ణేశ్వరీఅని ఆర్తితో ఆ తల్లిని ప్రార్థిస్తే తన బిడ్డలమైన మనకు ఆహారాన్ని సమకూర్చే దేవత అన్నపూర్ణాదేవి. లోకంలో అన్నదానానికి మించిన దానం మరొకటి లేదు.

### చంద్రఘంట అలంకారం విశిష్టత

శరన్నవరాత్రులలో మూడోరోజు శ్రీశైల భ్రమరాంబిక చంద్రఘంట అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తారు. అమ్మవారి ఈ అవతార పరమార్థం గురించి తెలుసుకుందాం. చంద్రఘంట అంటే?ఆది పరాశక్తి నుదుటిపై ఘంట ఆకారంలో అర్ధచంద్రుడు ఉండడం వలన అమ్మవారి ఈ స్వరూపానికి 'చంద్రఘంట' అనే పేరు వచ్చింది.చంద్రఘంట దేవి దివ్య స్వరూపంచంద్రఘంట స్వరూపంలో దర్శనమిచ్చే అమ్మవారి శరీరం మెరిసే బంగారు కాంతితో, సూర్యుని వలె ప్రకాశిస్తూ ఉంటుంది చంద్రఘంట స్వరూప విశిష్టతచంద్రఘంట స్వరూపంలో దర్శనమిచ్చే జగదాంబ సింహ వాహిని. ఈ తల్లి ధనుస్సు, బాణం గద, శూలం, పాశం మట్నదలగు ఆయుధాలు, పద్మ కమండలం, అభయ, వరద హస్తాలతో పది చేతులలో కలిగి ఉంటుంది. నవరాత్రులలో జగదాంబను చంద్రఘంట స్వరూపంలో పూజిస్తే ఆ తల్లి ధైర్యాన్ని వీరత్వాన్ని సకలాబి విశ్వాసం.పూజాఫలంచంద్రఘంట స్వరూపంలో దర్శనమిచ్చే ఈ దేవిని ఆరాధించడం వల్ల భయం తొలగిపోయి అపారమైన ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. పీడలు, నకారాత్మక శక్తులు నశిస్తాయని విశ్వాసం.ఏ శ్లోకాన్ని పఠించాలి?పిండజ ప్రవరారూఢా చండకోపాస్త్రకైర్యుతా ।ప్రసాదం తనుతే మహ్యం చంద్రఘంటేతి విశ్రుతాఅనే శ్లోకాన్ని పఠించడం వలన చంద్రఘంట దేవి అనుగ్రహాన్ని పొందవచ్చు. ఈ దేవి నవరాత్రులలో మనం కూడా ఇటు శ్రీశైలంలో చంద్రఘంట స్వరూపంలో ఉన్న భ్రమరాంబిక దేవిని, అన్నపూర్ణాదేవిగా అనుగ్రహించే దుర్మన్ను దర్శించిన సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ మాత్రే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి

## కులదేవత, ఇష్టదేవత మధ్య తేడాలేంటి?



హిందూ మతంలో ఎంతో ంది దేవుళ్లు, దేవతల ప్రస్తావన ఉంది. అందులో కులదేవత, ఇష్టదేవత అంటే ఎవరు? గ్రామ దేవత, క్షేత్రపాలకుడి మధ్య తేడాలేంటి? కుటుంబాలు, కొన్ని సమూహాలు ఒక దేవుడిని పూజిస్తే, గ్రామం మొత్తం మరో దేవతను, ఇంకా ఆలయాల్లో అనేక దైవాలను పూజిస్తుంటారు. ఈ దైవాలందరూ ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా, సంప్రదాయ పరంగా పూజలు అందుకుంటుంటారు.కులదేవత (లేదా కులదేవి)ఒక వంశం లేదా కులానికి అధిష్టాన దైవం. హిందూ సంస్కృతిలో, ప్రతి కుటుంబంలోనూ కులదేవతకు అత్యంత గౌరవనీయమైన స్థానం ఉంటుంది. 'కులదేవత' అనే పదం 'కులం' (వంశం), 'దేవత' (దైవం) అనే పదాల కలయికతో ఏర్పడింది. ఈ దైవిక రక్షకుడు వంశ పారంపర్యానికి రక్షకుడిగా ఉంటాడు. కులదేవతను ఆరాధించడం అంటే పూర్వీకులను గౌరవించడం, కుటుంబంపై ఉన్న దైవిక రక్షణను గౌరవించడం అని అర్థం. ప్రతి గోత్రం లేదా వంశానికి ఒక ప్రత్యేక దైవం ఉంటారు. వీరు హనుమంతుడు, భైరవుడు లేదా దుర్గాదేవి రూపాలు కావచ్చు. వివాహాలు లేదా ముఖ్యమైన జీవిత ఘట్టాలకు ముందు జరిపే పూజలు, కార్యక్రమాలు, వంశాభివృద్ధి కోసం ఈ దైవం ఆశీస్సులు కోరడంతోనే ప్రారంభమవుతాయి.వివాహాలు, నామకరణం, గృహప్రవేశం వంటి ముఖ్యమైన కార్యక్రమాలకు ముందు కులదేవతలను పూజించాలి. కార్యక్రమాన్ని దైవిక ఆశీస్సులతో ప్రారంభించాలి. పండుగల్లాంటి ప్రత్యేక రోజుల్లో దీపం వెలిగించాలి.వినాయక విగ్రహం పెట్టాలనుకుంటున్నారా? - 'ఇలాంటిదైతే' ధనలాభం ఉంటుందంటున్న జ్యోతిషులు!ఇష్టదేవత - వ్యక్తిగత అనుబంధంఇష్టదేవత అంటే వ్యక్తిగత దైవం అని అర్థం. దైవంతో ఆత్మకు ఉండే ప్రత్యేక అనుబంధం. కృష్ణుడు, దుర్గ, గణేశుడు లేదా శివుడు వంటి దైవ రూపాలతో ఆకర్షణ లేదా అనుబంధం పెంచుకోవడమే ఇష్టదేవతగా చెప్పుకోవచ్చు. ఒక వ్యక్తి ఎవరితోనైతే గాఢమైన ఆధ్యాత్మిక సంభాషణను ఏర్పరచుకుంటారో ఆ దైవం. వ్యక్తి చైతన్యం విస్తరించే కొద్దీ ఇష్టదేవత మారవచ్చు, కాబట్టి ఈ అనుబంధం చాలా వ్యక్తిగతమైనది, ఆత్మ ఉద్ధరణకు దోహదపడేది. ఇష్ట దేవతలందరికీ నిర్దిష్టమైన మంత్రాలు ఉంటాయి. వాటిని జపించడం ద్వారా బంధం మరింత బలపడుతుంది. మీరు మీ కుటుంబ సభ్యులతో మాట్లాడినట్లే వారితో మాట్లాడండి, మీ ఆశలను, కలలను పంచుకోవడం ద్వారా ప్రసన్నం చేసుకోవచ్చు.గ్రామ దేవత-గ్రామ సంరక్షకుడుగ్రామ దేవత ఒక గ్రామానికి లేదా నివాస ప్రాంతానికి మతపరమైన సంరక్షకుడు. కులదేవతలా కాకుండా, గ్రామ దేవత ఏ ఒక్క కుటుంబానికీ ప్రత్యేకం కాదు. ఒక నిర్దిష్ట గ్రామం లేదా ప్రాంతానికి చెందిన వారి సంప్రదాయం ఈ భావనలో అంతర్గతంగా ఉంటుంది. గ్రామాలు ఎంత చిన్నవైనా సంరక్షక దేవతను ఏర్పాటు చేసుకుంటారు. ప్రతి గ్రామంలో ముత్యాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ, గంగమ్మ, మైసమ్మ ఉంటారు. లింగమంతుల స్వామి, భైరవుడు, కాటమయ్య ఇలా పూజలందుకుంటుంటారు. గ్రామాల్లో ప్రబలే అంటువ్యాధులను దూరంగా ఉంచుతారని, వర్షాలు కురిపిస్తారని, తాము నివసించే ప్రాంతం, గ్రామాలకు రక్షణ కల్పిస్తారని నమ్ముతారు. పండుగలు, జాతరల ద్వారా సామూహికంగా మొక్కులు చెల్లించుకుంటారు. జంతు బలి, కొబ్బరికాయలు, పువ్వులు, పసుపును సమర్పిస్తారు.క్షేత్రపాలకుడు-పవిత్ర భౌగోళిక ప్రాంత సంరక్షకుడుక్షేత్రపాలకుడు అనే పదానికి అక్షరాలా 'ప్రాంత సంరక్షకుడు' అని అర్థం. ఇది సంస్కృత పదాలైన 'క్షేత్ర' (అంటే ప్రాంతం లేదా క్షేత్రం) 'పాల్' (సంరక్షకుడు) నుంచి వచ్చింది. పవిత్ర ప్రాంతాన్ని, ఆలయం సరిహద్దులను ప్రతికూల శక్తుల నుంచి సురక్షితంగా కాపాడడం ఈయన విధి. ప్రాచీన దేవాలయాల్లో క్షేత్రపాలకుని మందిరాలు ప్రత్యేకంగా ఉంటాయి. దైవత్వం మొదట రక్షిస్తుంది, ఆ తర్వాతే ప్రవేశానికి అనుమతిస్తుందని చెప్తుంటారు.అగరుబత్తీలు వెలిగించడం, ఆవనూనె సమర్పించడంతో పాటు ఆలయం లోపలికి వెళ్లే ముందు మందిర ప్రవేశద్వారం వద్ద ఉండే ద్వార పాలకులు, క్షేత్రపాలకులకు నమస్కరించాలి.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## టెన్త్, డిగ్రీ అర్హతతో ఢిల్లీ కోర్టుల్లో "641 పోస్టులు" - అప్లికేషన్లు ప్రారంభం!



టెన్త్?, డిగ్రీ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు గుడ్?న్యూస్?. ఢిల్లీ డిస్ట్రిక్ట్ కోర్టుల తరపున ఢిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు (డీఎస్ఎస్-ఎస్బీ).. పలు విభాగాల్లో పోస్టుల భర్తీకి ప్రకటన వెలువరించింది. రాత పరీక్ష, స్కిల్ టెస్టు, ఇంటర్వ్యూలతో నియామకాలుంటాయి. ఈ క్రమంలోనే ఈ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు చూద్దాం.

పే రూ.2,000.మొత్తం ఖాళీలు - 641వయసు: అన్ని పోస్టులకూ 2026 జూన్? 1 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారు అప్లై చేసుకోవచ్చు. నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు కేటగిరీని బట్టి పది నుంచి పదిహేనేళ్ల వరకు సడలింపులు వర్తిస్తాయి.టైర్-1లో 90 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. జనరల్ ఇంగ్లిష్ అండ్ కాంప్రహెన్షన్ 50 ప్రశ్నలు, జనరల్ నాలెడ్జ్ (కరెంట్ అఫైర్స్‌తో కలిపి) 20 ప్రశ్నలు, జనరల్ ఇంటెలిజెన్స్ 20 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు చొప్పున 90 మార్కులు. ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు కోత ఉంటుంది. వ్యవధి 90 నిమిషాలు. ఇందులో అర్హులైన వారికి మెరిట్ ప్రకారం డిస్క్రిప్టివ్ పరీక్షకు షార్ట్‌లిస్టు చేస్తారు.

రెండో దశ టైర్-2లోని డిస్క్రిప్టివ్ పరీక్ష: దీనిని 75 మార్కులకు నిర్వహిస్తారు. ఎస్సేకు 30, గ్రామర్‌కు 25, ట్రాన్స్‌లేషన్‌కు 20. ఇందులో అర్హత సాధించినవారిని స్కిల్ పరీక్షకు ఎంపిక చేస్తారు.మూడో దశ టైర్-3 స్కిల్ టెస్టు: ఇందులో భాగంగా 550 పదాల షార్ట్‌హ్యాండ్ డిక్టేషన్‌ను ఐదు నిమిషాల్లో తీసుకోవాలి. దాన్ని 40 నిమిషాల్లో కంప్యూటర్‌పై ట్రాన్‌స్క్రైబ్ చేయగలగాలి. ఇలా రెండు డిక్టేషన్‌లు ఇచ్చి ఎక్కువ మార్కులు వచ్చినదాన్ని పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేస్తారు.

నాలుగో దశ ఇంటర్వ్యూ: టైర్? 3 లో క్వాలిఫై అయిన వారికి దీనిని నిర్వహిస్తారు. దీనికి పది మార్కులు. ఇంటర్వ్యూను ఢిల్లీ డిస్ట్రిక్ట్ కోర్టులు నిర్వహించి మెరిట్ లిస్టు రూపొందిస్తాయి.

జూనియర్ జ్యుడిషియల్ అసిస్టెంట్:ఈ పోస్టులకు కూడా అభ్యర్థులను నాలుగు దశల్లో సెలెక్ట్? చేస్తారు. టైర్-1లో 120 మార్కులకు రాత పరీక్ష ఉంటుంది. జనరల్ ఇంగ్లిష్ అండ్ కాంప్రహెన్షన్-60 ప్రశ్నలు, జనరల్ నాలెడ్జ్-30 ప్రశ్నలు, జనరల్ ఇంటెలిజెన్స్-30 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు. వ్యవధి 120 నిమిషాలు.

టైర్-2లో డిస్క్రిప్టివ్ టెస్ట్ (ఇంగ్లిష్ లాంగ్వేజ్) ఉంటుంది. దీనిని 100 మార్కులకు కండక్ట్? చేస్తారు.. ఎస్సే-50 మార్కులు, గ్రామర్-30 మార్కులు, ట్రాన్స్‌లేషన్-20 మార్కులు.

టైర్-3 స్కిల్ టెస్టు (ఇంగ్లిష్ లాంగ్వేజ్)లో భాగంగా టైపింగ్ టెస్టు నిర్వహిస్తారు. ఇందులో నిమిషానికి 40 పదాల వేగంతో టైప్ చేసినవారిని ఇంటర్వ్యూకు ఎంపిక చేస్తారు.

టైర్-4లో ఇంటర్వ్యూ ఉంటుంది. దీనిని 15 మార్కులకు నిర్వహిస్తారు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా కేటగిరీల వారీగా తుది ఎంపిక ఉంటుంది.

ప్రాసెస్ సర్వర్:ఈ పోస్టులకు అభ్యర్థులను మూడు దశల్లో ఎంపిక చేస్తారు. టైర్-1లో రాత పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో 100 ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు. వ్యవధి 120 నిమిషాలు. ఇంగ్లిష్, హిందీ, జనరల్ నాలెడ్జ్ (కరెంట్ అఫైర్స్‌తో కలిపి), అరిథ్‌మెటిక్‌ల నుంచి 25 ప్రశ్నలు అడుగుతారు.టైర్-2లో డ్రైవింగ్ టెస్టు ఉంటుంది. ఇది అర్హత పరీక్ష మాత్రమే. ఇందులో ఎంపికైనవారికి 15 మార్కులకు టైర్? 3 ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

ప్యూన్/ ఆర్డర్లీ/ డాక్ ప్యూన్:ఈ పోస్టులకు అభ్యర్థులను రెండు దశల్లో ఎంపిక చేస్తారు. టైర్-1లో రాత పరీక్ష ఉంటుంది. దీనిని 100 మార్కులకు నిర్వహిస్తారు. ప్రశ్నాపత్రం ఇంగ్లిష్, హిందీల్లో ఉంటుంది. ఇందులో అర్హత సాధించిన వారికి టైర్? 2 ఇంటర్వ్యూ ఉంటుంది. దీనికి 15 మార్కులు. ఈ రెండిటిలో చూపిన ప్రతిభతో కేటగిరీల వారీగా తుది ఎంపిక చేస్తారు.

టైర్-1, టైర్-2ల్లో జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు కనీసం 45 శాతం మార్కులు సాధించాలి.

డీఎస్ఎస్ఎస్బీ రాతపరీక్ష, డిస్క్రిప్టివ్, షార్ట్‌హ్యాండ్/ టైపింగ్ టెస్టులను నిర్వహించి

## పిల్లలతో దూరం పెరుగుతోందా? - ఇలా సమయం కేటాయిస్తే ప్రాబ్లమ్



ప్రస్తుత రోజుల్లో తల్లిదండ్రులిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఉదయం లేవడం పిల్లలను రెడీ చేసి స్కూల్?కు పంపించడం, తాము రెడీ అయ్యి ఆఫీసులకు వెళ్లడం.. డైలీ ఇదే ప్రాసెస్. దీంతో పిల్లలతో గడిపే సమయమే ఉండదు. అయితే ఇలాగే ఉంటే పిల్లలకు, పేరెంట్స్‌కి మధ్య దూరం పెరిగిపోతుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే పిల్లలు తమకు స్కూల్లో లేదంటే బయట ఎదురైన అనుభవాలు, బాధలను ఎవరితో చెప్పుకోవాలో తెలియక క్రమక్రమంగా లోలోపలే క్రుంగిపోతుంటారని, ఫలితంగా మానసిక సమస్యలు తలెత్తుతాయంటున్నారు. ఇదంతా జరగకుండా ఉండాలంటే ప్రతిరోజూ ఓ నియమం పెట్టుకున్నట్లుగా పిల్లల కోసం కొంచెం సమయం కేటాయించాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పిల్లలు హ్యాపీగా ఫీల్? అవడమే కాకుండా, వారి మనసులో మాటలు తెలుసుకుని సమస్యలను సాల్వ్? కూడా చేయొచ్చని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం.ఇవి చేస్తే మంచిది:

ఉదయం లేచిన వెంటనే ఇల్లు ఊడ్చటం, గిన్నెలు కడగటం, వంట చేయటం, బట్టలు ఉతకటం వంటి పనులల్లోకి వెళ్లకుండా పిల్లలతో పేరెంట్స్? ఓ 5 నిమిషాలు సమయం గడపాలని సూచిస్తున్నారు నిపుణులు. ఈ క్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు ఒకరికొకరు గుడ్‌మార్నింగ్ చెప్పుకోవడం, పిల్లలకు ఓ ముద్దూ,ఓ హగ్గూ ఇవ్వడం వంటి వాటిని రోజువారీ అలవాట్లుగా మార్చుకోవాలంటున్నారు. ఫలితంగా పిల్లలు హ్యాపీగా ఫీల్ అవుతారని చెబుతున్నారు.ఇంటి పనులు, వంట పనులు, ఇల్లు శుభ్రం చేయడం వంటి పనుల్లో మీతో పాటు పిల్లలును కూడా భాగం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఇద్దరూ కలిసి మరింత ఎక్కువ సమయం గడపచ్చని.. పిల్లలు కూడా పనులు నేర్చుకుంటారని చెబుతున్నారు.వ్యాయామం చేసేటప్పుడు, వాకింగ్/ జాగింగ్‌కి బయటికి వెళ్లేటప్పుడు పిల్లలను కూడా మీ వెంట తీసుకెళ్లాలని చెబుతున్నారు. తద్వారా వారి శరీరానికీ వ్యాయామం అందుతుందని.. ఒకరికొకరు మరింత దగ్గరవ్వచ్చని వివరిస్తు న్నారు.పేరెంట్స్-పిల్లల మధ్య అనుబంధాన్ని పెంచడంలో ఆటలూ కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. అందుకే "పిల్లలతో ఆటలా.." అనుకోకుండా వీలు చిక్కినప్పుడల్లా వారితో సరదాగా ఆడుకోవడం/వారిని ఆడించడం చేయమంటున్నారు. ఆటలంటే ఫిజికల్ యాక్టివిటీకి సంబంధించినవి మాత్రమే కాదని చెస్, లూడో, క్యారమ్స్ వంటి గేమ్స్ కూడా కలిసి ఆడుకోవచ్చని సూచిస్తున్నారు.

ప్రస్తుతం చాలా మంది గార్డెనింగ్?ను తమ రొటీన్?లో భాగం చేసుకున్నారు. అయితే "పిల్లలకెందుకు ఈ పనులు?" అనుకోకుండా వారిని గార్డెనింగ్?లో భాగం చేయమంటున్నారు. అంటే మొక్కలకు నీళ్లు పెట్టడం, పూల తెచ్చడం వంటి చెబితే వారికి మంచి అలవాట్లు అలవడడంతో పాటు ఇద్దరూ కలిసి కాసేపు సమయం గడిపినట్లా ఉంటుందంటున్నారు.

పిల్లలు స్కూల్? నుంచి రాగానే ట్యూషన్లకు వెళ్లడం, పెద్దలు ఆఫీసుల నుంచి రాగానే పనులు మొదలెట్టడం సహజమే. అయితే వీటితో పాటు తల్లిదండ్రులు, పిల్లలు ఒక దగ్గర కూర్చుని కొద్దిసేపు టైమ్ స్పెండ్ చేసేలా ప్లాన్ చేయాలంటున్నారు.పిల్లలు నిద్రకు ఉపక్రమించే సమయంలో చాలా మంది తల్లిదండ్రులు ఫోన్?తో కాలక్షేపం చేస్తుంటారు. కానీ ఇది సరైంది కాదంటున్నారు. ఫోన్‌ను పక్కకు పెట్టి పిల్లలకు స్లీపింగ్?లో హెల్ప్ చేయాలని, వాళ్లు మంచి నిద్రపోయేలా బెడ్ టైమ్ స్టోరీస్ చెప్పాలని సూచిస్తున్నారు.

## రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన తహసీల్దార్ మరియు మండల సర్వేయర్ వలలో చిక్కారు.

● అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



**తెలంగాణ, హైదరాబాద్:** రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్మెట్ మండలానికి చెందిన మండల సర్వేయర్ శ్రీ బటుక శ్రీనివాసులు మరియు తహసీల్దార్ శ్రీ బి. సుదర్శన్ రెడ్డి లను అధికారులు పట్టుకున్నారు. మార్గదర్శకాల ప్రకారం లేఅవుట్ కోసం సర్వే నిర్వహించి, 'జాయింట్ ఇన్స్పెక్షన్ సర్వే రిపోర్ట్' జారీ చేసే అధికారిక పనిని పూర్తి చేయడానికి, సూచన మేరకు ఫిర్యాదుదారు నుండి రూ. 20,00,000/- లంచం తీసుకుంటుండగా అబ్దుల్లాపూర్మెట్ వద్ద పట్టుబడ్డారు. నిందితులైన అధికారులు మొదట రూ. 30,00,000/- లంచం డిమాండ్ చేయగా, ఆ తర్వాత దానిని రూ. 20,00,000/-కి తగ్గించారు. వద్ద ఉన్న లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రసాయన పరీక్షలో చేతి వేళ్లపై లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది (పాజిటివ్ ఫలితం వచ్చింది). తద్వారా మరియు తమ ప్రభుత్వ విధులను అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించినట్లు తేలింది. అబ్దుల్లాపూర్మెట్ మండల సర్వేయర్ శ్రీ బటుక శ్రీనివాసులుమరియు తహసీల్దార్ శ్రీ బి. సుదర్శన్ రెడ్డి లను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న కేసుల గౌరవనీయ ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి. ఫోన్ నంబర్ - 1064 (టోల్-ఫ్రీ నంబర్) ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. అలాగే, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ మరియు (గతంలో ట్విట్టర్ -ద్వారా కూడా ఏసీబీ తెలంగాణను సంప్రదించవచ్చు. తెలంగాణ దీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో యొక్క కోడ్ ప్రదర్శించబడింది. బాధితుడు లేదా ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

## ఆరోగ్య రక్షణ కోసం ఆర్ఓ మంచినీరు యూనియన్ బ్యాంక్ వారికి కృతజ్ఞతలు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గజపతినగరం, అక్టోబర్ 13:** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ద్వారా శుద్ధి చేయబడిన మంచినీటిని అందించడం జరుగుతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. దత్తిరాజేరు మండలం సరైవలస గ్రామంలో యూనియన్ బ్యాంక్ సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను మంగళవారం మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చినప్పుడు గ్రామంలో కలుషిత నీరు తాగడంతో క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని మంచి త్రాగునీరు అందించాలని ప్రజలు పోరాటం జరిగిందన్నారు. అందుకే గ్రామంలో మంచినీరు అందించాలనే సంకల్పంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నాలుగు వాటర్ ప్లాంట్లు అందించిన యూనియన్ బ్యాంక్ వారికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామం తో పాటు పరిసర ప్రాంతాలకు శుద్ధి చేయబడిన మంచినీటిని అందించడానికి ఎలక్ట్రికల్ వెహికల్స్ సైతం అందుబాటులో ఉంటుందన్నారు. ఆరోగ్యాలు మెరుగుపరచుకోవటం కోసం శుద్ధి చేయబడిన నీటిని త్రాగాలన్నారు. గ్రామాలను అభివృద్ధి పరచడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీ బలపరిచిన అభ్యర్థులకు భారీ మెజార్టీ తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చప్పా చంద్రశేఖర్, బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సునీత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని కలిసిన జెడ్పి సీఈఓ ఎం. కృష్ణమోహన్



**ఏలూరు, అక్టోబర్, 13 :** జిల్లాలో పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఏలూరు జిల్లా పరిషత్ సీఈఓఎం.కృష్ణమోహన్ ఆదేశించారు ఏలూరు జిల్లా పరిషత్ సీఈఓ.ఎం.కృష్ణమోహన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక కలెక్టర్‌లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వైద్యశాఖ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.కృష్ణమోహన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు జెడ్పి సీఈఓగా నియమించింది. ఈ మేరకు జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది సీఈఓ ఎం. కృష్ణమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు.

## కొండ దిగువన గల మోడల్ ఇరిగేషన్ గెస్ట్ హౌజ్లో



కొండ దిగువన గల మోడల్ ఇరిగేషన్ గెస్ట్ హౌజ్లోని సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పరిస్థితిని పర్యవేక్షిస్తున్న
రాష్ట్ర దేవాదా య శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, కమిషనర్ రామచంద్ర మోహన్,
జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖ రబాబు, ఈవో వీకే శీనా నాయక్ తదితరులులి

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి బాలల గృహం, వృద్ధాశ్రమాలను సందర్శించారు

● అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ (సెషన్స్ విభాగం, నాంపల్లి, హైదరాబాద్) కార్యదర్శి శ్రీమతి ఎ. శ్రీదేవి, ఈ రోజు ముషీరాబాద్‌లోని 'నింటిగేల్ చిల్డ్రన్స్ హోమ్' (బాలల గృహం) మరియు 'సిస్టర్స్ హోమ్' వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. నింటిగేల్ చిల్డ్రన్స్ హోమ్ సందర్శన సందర్భంగా, శ్రీమతి ఎ. శ్రీదేవి పిల్లలతో ముచ్చటించి వారి విద్య, ఆరోగ్యం, ఆహారం, వసతి, దైనందిన కార్యకలాపాలు మరియు సాధారణ సంక్షేమం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు సురక్షితమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని, వారి విద్యాపరమైన మరియు మానసిక వికాసానికి అవసరమైన మద్దతును అందించాలని ఆమె యాజమాన్యానికి సూచించారు. పిల్లల హక్కులను పరిరక్షించడం మరియు వారికి ఎటువంటి అన్యాయం జరగకుండా చూడటం సంబంధిత అధికారుల బాధ్యత అని ఆమె నొక్కి చెప్పారు. ఆ తర్వాత, ఆమె ముషీరాబాద్‌లోని 'సిస్టర్స్ హోమ్' వృద్ధాశ్రమాన్ని సందర్శించి, అక్కడ నివసిస్తున్న వృద్ధులతో మాట్లాడారు. వారి ఆరోగ్యం, ఆహారం, వసతి, వైద్య సదుపాయాలు మరియు ఇతర అవసరాల గురించి ఆమె ఆరా తీశారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవనాన్ని కల్పించడం, వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం మరియు పరిశుభ్రమైన వాతావరణంలో వారు సురక్షితంగా జీవించేలా చూడటం యొక్క ప్రాముఖ్యతను ఆమె వివరించారు. బాలల హక్కులు, వృద్ధుల సంక్షేమం, భరణం మరియు ఇతర న్యాయపరమైన అంశాలకు సంబంధించి అర్హులైన వ్యక్తులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయం చేకూర్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి శ్రీ విజయ భాస్కర్, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు, వృద్ధాశ్రమ ఇన్‌ఛార్జ్ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు చెందిన శ్రీ కేశవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా, పిల్లలు మరియు వృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ మరియు అవసరమైన న్యాయ సహాయం అందించడం పట్ల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తన నిబద్ధతను చాటుకుంది.

## మాజీ మంత్రి బొత్స నిజాలు మాట్లాడాలి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హితవు

● పోలవరం ఎత్తు పై అపోహలు సృష్టించవద్దు



**గజపతినగరం, అక్టోబర్ 13 :** శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి, వైకాపా నేత బొత్స సత్యనారాయణ నిజాలు మాట్లాడాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఇటీవల కాలంలో బాడంగి పర్యటనలో బొత్స సత్యనారాయణ పోలవరం ఎత్తుపై చేసిన కామెంట్ల గురించి మంగళవారం దత్తిరాజేరులో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ని విలేకరులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పందిస్తూ... పోలవరం డ్యామ్ ఎత్తు పై ప్రజల్లో అపోహలు సృష్టించవద్దని హితవు పలికారు. పోలవరం ఎడమ కాలువ నుండి అనకాపల్లి వరకు కాలవ ద్వారా నీరు చేరుకుంటుందని, అక్కడ నుండి మూడు లిఫ్టుల ఎత్తిపోతల ద్వారా తాటిపూడికి, 6 లిఫ్టుల ఎత్తిపోతల ద్వారా బాడంగికి నీరు వస్తుందన్న విషయాన్ని మాజీ మంత్రి బొత్స గ్రహించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం చేసిన ఘనత గొడ్డలి పార్టీకే దక్కుతుందని, రీటెండరింగ్ అంటూ పనులలో జాప్యం కలగటానికి కారణం వైఎస్ఆర్సిపి అన్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించడంలో వైసీపీని మించిన పార్టీ మరొకటి లేదని, వాస్తవాలు ప్రజలకు తెలుసన్నారు. ఇటీవల కాలంలోనే పోలవరం ఎడమ కాలవ ద్వారా నీటిని అనకాపల్లికి రప్పించి, ఆ ప్రాంత రైతుల మోములో చిరునవ్వులు చిందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి దక్కుతుందన్నారు. అప్పటికీ, ఇప్పటికీ ప్రాజెక్టు డిజైన్లలో ఎటువంటి మార్పులు జరగలేదని రైతులను తప్పు దోవ పట్టించే మాటలు హాస్యాస్పదమన్నారు. వైసీపీ నాయకులు సిద్ధాంత ప్రకారం మాట్లాడాలని, కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు వైసీపీ నాయకులకు లేదని, బూటకపు మాటలను వినే పరిస్థితిలో ప్రజలు లేరని మంత్రి కొండపల్లి ఉద్ఘాటించారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తజన సందోహం అన్నపూర్ణాదేవి అలంకారంలో కనకదుర్గమ్మ దర్శనానికి పెద్ద ఎత్తున తరలి వస్తున్న భక్తులు



**అక్టోబర్ 13, 2026:** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిస్తున్న కనకదుర్గమ్మను దర్శించు కునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నారు.
అమ్మవారి దర్శనంతో భక్తులు పులకించిపోయారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు, పోలీసు సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## కేయూ బయోటెక్నాలజీ విభాగాధిపతిగా శ్రీనివాస్



**హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 13:** కాకతీయ విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగం నూతన అధిపతిగా డాక్టర్ పి.శ్రీనివాస్ నియమితులయ్యారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్, ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల కాలం ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ బయోటెక్నాలజీ విభాగం నూతన అధిపతిగా డాక్టర్ పి.శ్రీనివాస్ నియమితులయ్యారు. రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రం మంగళవారం ఆయనకు ఉత్తర్వులు అందజేశారు. ప్రస్తుత విభాగాధిపతిగా ఉన్న టి.శాస్త్రి నుంచి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు.

## తాటిపూడి రైతులకు గొర్రెపాటి బుచ్చి అప్పారావు మార్గదర్శకులు

మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**గజపతినగరం, అక్టోబర్ 13:** తాటిపూడి రైతులకు గొర్రెపాటి బుచ్చి అప్పారావు మార్గదర్శకులు అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గంట్యాడ మండలం తాటిపూడి రిజర్వాయర్ నిర్మాణ సాధకుడు, మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి విశాఖ జిల్లా బోర్డు అధ్యక్షులు స్వర్గీయ గొర్రెపాటి బుచ్చి అప్పారావు 113 వ జయంతి సందర్భంగా అప్పారావు విగ్రహానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతన్నల శ్రేయస్సు కోసం తాటిపూడి రిజర్వాయర్ నిర్మాణానికి కంకణం కట్టుకుని పూర్తి చేసిన మహనీయుడు బుచ్చి అప్పారావు అన్నారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే గొర్రెపాటి బుచ్చి అప్పారావు తాటిపూడి రిజర్వాయర్ పూర్తి చేయడంతోనే నేడు ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ప్రాంతానికి ఎమ్మెల్యేగా మంచి మనిషిగా అనేక సేవలందించిన అప్పారావు విగ్రహం ఏర్పాటు చేయడం ఆయన సేవలకు మనం అందించే గౌరవం అన్నారు.. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ తాటిపూడి రిజర్వాయర్ నుంచి సాగునీరు రావడంతో కష్ట కాలంలో కూడా పంటలు పండుతున్నాయన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ బుచ్చి అప్పారావు విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు జయంతోత్సవాల జరపటంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. కూటమి నాయకులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో నడవాలి. మానవత వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ రామచంద్రారెడ్డి



**కామవరపుకోట, అక్టోబర్ 12 :** ప్రతి ఒక్కరు సేవా మార్గంలో నడవాలని ఎదుటి వారికి సహాయం చేయాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడిలో ఎన్ రామచంద్రారెడ్డి 8 సంవత్సరాల తర్వాత తడికలపూడి యూనిట్ సందర్శించి పలుసేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు అందజేసిన మార్చురీ ఫ్రీజర్లు, స్టీలు పాడీలు, కైలాస రథము భద్రపరుచుకొనుటకు బిల్డింగ్, కైలాస రథములను ప్రారంభించారు. మానవతా స్టేట్ కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవతా సెంట్రల్ కమిటీ చైర్మన్ కండెపు సూర్యనారాయణ,జిల్లా మానవతా అధ్యక్షులు వాసిపోయిన చంద్రయ్య , మానవత వ్యవస్థాపకులు రామచంద్రరెడ్డి తో కలిసి బిల్డింగ్ ప్రాంగణం చుట్టూ, కైలాసగిరి ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదనంతరం తడికలపూడి వారు చేసే సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై డోనర్స్ పెద్ద ఎత్తున మానవత సంస్థ ద్వారా ప్రజలకు ఉపయోగపడే కైలాస రథంను ఇచ్చిన సూర్య మోటార్స్ అధినేత చామర్తి కృష్ణారావును, మార్చురీ ఫ్రీజర్ అందజేసిన పారేపల్లి పుల్లాచారినీ, బిల్డింగ్ నిర్మాణానికి సహకరించిన దాతలు కోరుకొండ రాంబాబు అండ్ బ్రదర్స్ , మెట్టికాయల నాగేశ్వరావు, మట్టే కుటుంబ సభ్యులును రామచంద్ర రెడ్డి గారు అభినందించి, సత్కరించడం జరిగింది. మానవత తడికలపూడి శాఖ పూర్వ అధ్యక్షులు ఉమ్మడిసింగు పార్వతి శంకర్ అనారోగ్యంగా ఉండటంతో వారి ఇంటికి త్వరగా కోలుకోవాలని నైతిక సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా తడికలపూడి శాఖ అధ్యక్షులు మిర్యాల చంద్రశేఖర్ చైర్మన్ గంగాధర ప్రసాద్ ,నల్లూరి కాంతారావు, తూతా లక్ష్మణరావు, పావులూరు గాంధీ, మెరుగు సుందర్రావు, దేవరపల్లి పరమేశ్వరరావు, దేవరపల్లి రామ్మోహన్ రావు,ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, మలకలపల్లి రాఘవయ్య, గుడపాటి శ్రీనివాసరావు, కమ్మ శ్రీనివాసరావు, కొనకల్ల కృష్ణారావు, మాదు గంగాధర్రావు, పెరవలి శ్రీను, మానవత సభ్యులు, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఫొటోలు



**దుబాయ్:** గల్ఫ్ తెలంగాణ ఫోరం ఆధ్వర్యంలో అక్టోబర్ 11న దుబాయ్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను విదేశీ గడ్డపై ఘనంగా నిర్వహించి తెలంగాణ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్పారు. దుబాయ్‌లో నివసిస్తున్న తెలంగాణ ప్రాంత ప్రజలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ నుంచి విచ్చేసిన మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే గణేశ్ బిగాల , ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ , ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి , బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ , బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం అధ్యక్షుడు మహేశ్ బిగాలరాష్ట్ర నాయకురాలు ఐశ్వ షకీల్ తదితర ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జీటీఎఫ్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఆకుల సురేందర్ పటేల్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీలు బాలరాజ్ గౌడ్ , యుజ్వేంద్ర , వైస్ ప్రెసిడెంట్లు శ్రీకాంత్ రాజేశ్ కోఆర్డినేటర్ రాజేశ్వర్, అభినవ్, చంద్రకాంత్ గుప్తా, రవన్నతో పాటు జీటీఎఫ్ కోఆర్డినేటర్లు, కార్యవర్గ సభ్యులు, వాలంటీర్లు సమష్టిగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా విభాగం తరపున కళ్యాణి, లక్ష్మీ అక్క, కల్పన, మమత, ఉషశ్రీ, వైదేవి, వేద, స్వాతి, లక్ష్మీసతీశ్ రెడ్డి , సీ.ఎస్.ఆర్ , ఆనంద్ రెడ్డి , ప్రశాంత్ , మహేశ్, రాజ్‌కుమార్ గారు, రజనీకాంత్, వెంకటేశ్, నక్క లక్ష్మణ్, అనుషా శ్రీకాంత్ , అనుషా , శ్రీహరి రెడ్డి , కేశవిని సతీష్, ఉదయ్ కుమార్ , శ్వేత, అరుంధతి రాజ్ , మురళి, రజిత , సునీత, సుధా , శేఖర్ , లీల , సంపత్ కుమార్, జీటీఎఫ్ బృందంలోని ప్రతి ఒక్కరి సమిష్టి సహకారంతో బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయగలిగాము. అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. తదితర మహిళా సభ్యులు చురుకుగా పాల్గొని బతుకమ్మ సంబరాలను సంప్రదాయబద్ధంగా, ఎంతో ఉత్సాహంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, తెలంగాణ ఆడపడుచుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# మహిళలకు భరోసా - రైతన్నలకు వరం

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు

- దత్తి రాజేరులో కస్టమ్ హైరింగ్ సెంటర్ ప్రారంభం
- ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, కేంద్రమంత్రి పేమ్మసాని గార్ల సహకారం
- అమరావతి కేంద్రంగా అమ్మవారి సన్నిధిలో నేషనల్ సరస్ ప్రారంభం



**గజపతినగరం, అక్టోబర్ 13 :** కస్టమ్ హైరింగ్ సెంటర్లతో మహిళలకు భరోసా కలగటంతో పాటు రైతన్నలకు వరమని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని దత్తిరాజేరు మండల కేంద్రంలో మంగళవారం కస్టమ్ హైరింగ్ సెంటర్‌ను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. జిల్లాలో రామభద్రపురం, ఎల్ కోట, గంట్యాడలో కూడా సి.హెచ్.సి సెంటర్లను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో 1995లో డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసిన మహానీయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అదే వరవడితో ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడటం ద్వారా కుటుంబ వ్యవస్థ మెరుగుపడుతుందనే నమ్మకాన్ని సృష్టిస్తున్న నాయకుడు కూడా చంద్రబాబు అన్నారు. గ్రామస్థాయి నుంచి మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య, రాష్ట్ర కోఆర్డినేటర్ కమిటీలలో మహిళలను ఎంపిక చేస్తూ లీడర్ షిప్ కోసం కార్యాచరణ చేస్తున్నామన్నారు. ఇందుకు గాను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచే విధంగా చేయడం కోసం మహిళా పారిశ్రామికవేత్తలను రూపొందించేలా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళల్లో చైతన్యం తీసుకురావడం కోసం అమరావతి కేంద్రంగా అమ్మవారి పండగ నేపథ్యంలో దేశం నలుమూలల నుంచి వచ్చే మహిళలు తయారు చేసిన ఉత్పత్తులుతో నేషనల్ సరస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు తయారు చేసిన వస్తువులు అమ్మకాల ద్వారా ఆత్మస్థైర్యం నింపటం కోసం సరస్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. సి హెచ్‌సి ద్వారా రైతులకు తక్కువ ధరలకు వ్యవసాయ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సి హెచ్ సి సెంటర్లలో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, డ్రోను, రోటవేటర్ వంటి పరికరాలు అందుబాటులో ఉంటాయని, రైతన్నలు ఉపయోగించుకోవాలని సూచించారు. సెర్ఫ్ ద్వారా ఎఫ్ పి ఓ, ఐ ఎఫ్ సి యాంకర్లుగా, మహిళా సాధికారత కోసం మహిళలకు బంగారు భవిష్యత్తును అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి జిల్లాలో నైపుణ్యత కలిగిన 300 మంది మహిళలను ఎంపిక చేసి గ్లోబల్ మార్కెటింగ్ చేయటం కోసం త్వరలోనే శిక్షణ ఇవ్వనున్నామన్నారు. కూటమి ప్రభుత్వ అందిస్తున్న ప్రభుత్వ పథకాలను, అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి చేయూతని అందిస్తున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. డ్వాక్రా మహిళల అపోహలను తరిమికొట్టేందుకు మన డబ్బులు మన లెక్కలు ప్రత్యేక యాప్ తీసుకురావడం జరిగిందన్నారు. డ్వాక్రా మహిళల కోసం అనేకమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని అందులో భాగంగా డిజిటల్ పేమెంట్ యూపీఐ ద్వారా చెల్లింపు సులభతరం చేయడం జరిగిందన్నారు. 20 లక్షలు రుణం పొందిన డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో 32 వేల రూపాయలు రాయితీ కల్పించడం జరిగిందని, ఈ విధానాన్ని దేశంలో మిగతా రాష్ట్రాలు ప్రస్తుతం ఆవలంబిస్తున్నాయన్నారు. సి హెచ్ సి బ్రోచరును ఆవిష్కరించారు. రైతు చూచిక ఉన్న ఎడ్ల బండితో కూడిన జ్ఞాపికను మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు సి.హెచ్.సి సభ్యులు బహుకరించారు. సమావేశంలో థాంక్యూ మినిస్టర్ కొండపల్లి అంటూ మహిళలు ప్లక్కార్డులతో ప్రదర్శన చేశారు. కార్యక్రమానికి ముందు సిహెచ్ సి సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి కొండపల్లి పరిశీలించారు. సెంటర్ వద్ద మంత్రి కొండపల్లి ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చప్పా చంద్రశేఖర్, రామ, డి ఆర్ డి ఎపిడి శ్రీనివాస్ పాణి, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# అమరజీవి జలధార - ఆరోగ్య ప్రధాయిని

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వటమే లక్ష్యం
- 124.48 కోట్ల జల జీవన్ మిషన్ నిధులు
- గజపతినగరంలో 117 పనులకు శంకుస్థాపన



**గజపతినగరం, అక్టోబర్ 13 :** అమరజీవి జలధార పథకం ప్రతి ఇంట ఆరోగ్య ప్రదాయని అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గజపతినగరం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం 124.48 కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మించే ఇంటింటికి కుళాయి పనులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సుమారు 125 కోట్ల రూపాయలతో త్రాగునీరు అందించాలనే సంకల్పంతో ఇంటింటికి కులాయి కోసం జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేయటం జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గజపతినగరంలో 80 పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే కింగువ, లోగిస, గజపతినగరం, కొర్ల బైపాస్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత తరుణంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి 50 లక్షల నుండి కోటి రూపాయల వరకు అభివృద్ధిని చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో జలజీవన్ మిషన్ నిధులు మంజూరైనప్పటికీ పనులు చేపట్టకుండా జాప్యం చేయటం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోడీ నీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలజీవన్ మిషన్ నిధులు మంజూరు చేయాలని కోరడంతో తిరిగి మరలా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో కలుషిత నీరు నుంచి విముక్తి కలిగించి స్వచ్ఛమైన నీరు అందించడానికి జేజేఎం నిధులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామాలను అభివృద్ధి పరచటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. కుళాయిల నుండి నీటిని వృధా చేయకూడదని, నీటిని పొదుపుగా వాడుకుని భావితరాలకు స్వచ్ఛమైన నీటిని అందించడానికి సంకల్పంతో ముందుకు సాగాలని మంత్రి కొండపల్లి ప్రతిజ్ఞ చేయించారు. వేదిక వద్ద సెల్ఫీ స్టాండ్ వద్ద ప్రజలతో కలిసి ఫోటోలు తీయించుకున్నారు. ప్రజలకు అన్ని విధాల మంచి చేస్తున్న ఓటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు అండగా నిలవాలన్నారు. మాజీ మంత్రి పడాల అరుణ మాట్లాడుతూ నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కరించడం కోసం నిధులు తీసుకురావడం చాలా గర్వంగా ఉందని, మంత్రి కొండపల్లి సారధ్యంలో జిల్లాలోనే గజపతినగరం నియోజకవర్గాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మనీ మనీ అనే ప్రజా ప్రతినిధులు ఉన్న ప్రస్తుత రోజులలో పని పని అంటూ మంత్రి కొండపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న, చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఏఎంసీ చైర్మన్ గోపాల రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అమలుపరచడంలో ఇబ్బందులను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేసిన దుర్మార్గమైన పరిపాలనతో రాష్ట్రం అధోగతి పాలు అయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# భక్తులకు సేవే దైవసేవ.. ఇంద్రకీలాద్రిపై మానవతా పరిమళం

- మంచినీరు, మజ్జిగ పంపిణీ.. పసిపిల్లలకు వేడి పాలు.. సేవలో భాగస్వాములైన స్వచ్ఛంద సంస్థలు, యువ వాలంటీర్లు



**అక్టోబర్ 13, 2026:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో ఇంద్రకీలాద్రి భక్తి పారవశ్యంలో మునిగితేలుతుండగా, అమ్మవారి దర్శనానికి తరలివస్తున్న భక్తులకు అందుతున్న సేవలు మానవతా విలువలను చాటుతున్నాయి. ఎండ, రద్దీతో ఇబ్బంది పడకుండా భక్తులకు మంచినీరు, మజ్జిగ అందించడంతో పాటు, పసిపిల్లల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేడి పాలు కూడా పంపిణీ చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు, చీూా యువ వాలంటీర్లు, రెడ్‌క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవుతూ భక్తులకు అండగా నిలుస్తున్నారు. దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు మంచినీరు, మజ్జిగ అందించడం ఉపశమనాన్ని కలిగిస్తోంది. చిన్నారులతో వచ్చే కుటుంబాలకు వేడి పాలు అందించడం ప్రత్యేకంగా ఉపయోగపడుతోంది. సేవాభావంతో ముందుకొస్తున్న వాలంటీర్లు భక్తులకు అవసరమైన సహాయం అందిస్తూ, వృద్ధులు, మహిళలు, చిన్నారుల పట్ల శ్రద్ధ చూపుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందుబాటులో ఉండేలా సంబంధిత వైద్య సిబ్బంది సేవలు అందిస్తున్నారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు కూడా ఈ సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. , యువజన సంఘాలు, కళాశాలల వాలంటీర్లుగా విద్యార్థులు భక్తులకు మంచినీరు, మజ్జిగ, వేడి పాలు పంపిణీ చేయడంతో పాటు క్యూలైన్లలో క్రమశిక్షణ, వృద్ధులు, మహిళలు, చిన్నారులకు అవసరమైన సహాయం అందిస్తున్నారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ వంటి విలువలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకంగా నిలుస్తున్నాయి. సమాజానికి బాధ్యతగల మంచి పౌరులను అందించేందుకు విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమని నిర్వాహకులు పేర్కొంటున్నారు. అధికారుల సమన్వయం.. సేవా కార్యక్రమాలకు తోడ్పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన వివిధ విభాగాలతో సమన్వయం చేస్తోంది. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర ఆధ్వర్యంలోని నగరపాలక సంస్థ విభాగాల పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలు భక్తులకు మెరుగైన వాతావరణం కల్పించడంలో కీలకమైనవి. దేవాదాయ శాఖ మంత్రివర్యుల దిశానిర్దేశంతో ముఖ్య కార్యదర్శి, కమిషనర్ పర్యవేక్షణలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శీనా నాయక్ ఆధ్వర్యంలో ఆలయ సంబంధిత ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన సౌకర్యాల నిర్వహణ కొనసాగుతోంది. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా గాంధీ కూడా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన అంశాల్లో దేవస్థానం తరపున భాగస్వామ్యం వహిస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు ఆధ్వర్యంలోని పోలీసు యంత్రాంగం భక్తుల భద్రత, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారిస్తోంది. రద్దీ సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లతో పాటు అవసరమైన మార్గనిర్దేశం అందించడం పోలీసుల విధుల్లో ముఖ్యమైన భాగంగా కొనసాగుతోంది..

# విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదు
# కరెంటు కోసం రైతుల రాస్తారోకో

**అక్టోబర్ 13:** కాంగ్రెస్ సర్కార్ పాలనలో అన్నదాతలకు ఓ వైపు సాగునీరు లేక, మరోవైపు కరెంట్ కోతలతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు.. కరెంట్ కోతలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సబ్ స్టేషన్లను ముట్టడిస్తూ రేవంత్‌సర్కార్ తీరుకు వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్నారు. గత 3 రోజులుగా రైతుల పంట పొలాలకు సక్రమంగా కరెంటు రావడం లేదని మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని మహదేవుని పేట గ్రామంలో గల ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు. ఖరీఫ్ సీజన్‌లో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా మొక్కజొన్న, పత్తి, వరి మినుము తదితర పంటలను సాగు చేయడం జరిగిందన్నారు. పంటలు చేతికి వచ్చే దశలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన కొద్దిపాటి గంటల కరెంటు కూడాలో వోల్టేజ్‌తో రావడం జరుగుతుందన్నారు. దీంతో పంటలకు సరైన నీరు అందడం లేదని ఆందోళన చేశారు. కరెంటు విషయంలో స్థానిక విద్యుత్ సిబ్బందికి విన్నవించిన పట్టించుకోవడంలేదని అన్నారు. తాము సాగు చేసిన పంటను కాపాడుకోవాలని ఉద్దేశంతోనే ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చ చెప్పడంతో రైతుల ఆందోళన విరమించారు.



# బరువు తగ్గాలంటే నీరే తాగాలా డైట్ సాఫ్ట్ డ్రింక్స్‌తోనూ ఫలితం.. అధ్యయనంలో వెల్లడి..



సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలో బరువు తగ్గించే ఆహార ప్రణాళికలు, ఛాలెంజ్‌లు విస్తృతంగా ప్రచారంలో ఉంటున్నాయి. బరువు తగ్గేందుకు చాలా పద్ధతులు కేలరీలను తగ్గించడం లేదా కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండడంపై దృష్టి పెడుతున్నాయి. అయితే, తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. బరువు తగ్గించే క్రమబద్ధమైన కార్యక్రమంలో భాగంగా తీసుకుంటే, డైట్ సాఫ్ట్ డ్రింక్స్ కూడా నీటితో సమానమైన ఫలితాలను అందించే అవకాశం ఉంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ ప్రచురించిన ఈ అధ్యయనంలో, దీర్ఘకాలికంగా బరువు తగ్గేందుకు డైట్ సాఫ్ట్ డ్రింక్స్ దాదాపు నీటితో సమానమైన ఫలితాలను ఇచ్చినట్లు వెల్లడైంది. కేలరీలు లేని లేదా తక్కువ కేలరీలు కలిగిన స్వీటెనర్లతో తయారుచేసే పానీయాలపై ఇప్పటివరకు నిర్వహించిన పరిశోధనల్లో ఇది అత్యంత సుదీర్ఘమైన, సమగ్రమైన యాదృచ్ఛిక నియంత్రిత అధ్యయనంగా పేర్కొన్నారు. ఎన్ఎన్ఎస్ లేదా డైట్ పానీయాలు..నాన్ న్యూట్రిటివ్ స్వీటెనర్స్ (ఎన్ఎన్ఎస్) అనేవి చక్కెరకు ప్రత్యామ్నాయంగా పానీయాలు, ఆహార పదార్థాల్లో ఉపయోగించే తక్కువ లేదా సున్నా కేలరీల తీపి పదార్థాలు. 104 వారాల పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్‌లో, దీర్ఘకాలిక బరువు నిర్వహణ కోసం ఎన్ఎన్ఎస్ పానీయాలు లేదా డైట్ పానీయాలు నీటితో సమానమైన ఫలితాలను అందించినట్లు వెల్లడైంది. ముఖ్యంగా అసిసల్ఫేమ్ పొటాషియం (అసిసల్ఫేమ్-కె), ఆస్పర్టేమ్, సుక్రలోజ్ వంటి స్వీటెనర్లు కలిగిన పానీయాలను పరిశీలించారు. ఈ పరిశోధన బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైంది. అధిక బరువు లేదా ఊబకాయ సమస్యలు ఎదుర్కొంటున్న 493 మంది పెద్దలు ఈ పరిశోధనలో పాల్గొన్నారు. వీరికి క్రమబద్ధమైన ప్రవర్తనా ఆధారిత బరువు నిర్వహణ కార్యక్రమాన్ని అమలు చేశారు. యాదృచ్ఛిక పద్ధతిలో పాల్గొన్నవారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి రోజూ నీరు, మరో బృందానికి మార్కెట్లో అందుబాటులో ఉన్న డైట్ పానీయాలను అందించారు. ఈ పానీయాల్లో ఉపయోగించిన స్వీటెనర్ల పరిమాణం యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ అథారిటీ (ఈఎఫ్ఎస్ఏ) నిర్దేశించిన భద్రతా పరిమితులకు లోబడి ఉంది. మెరుగ్గా ఫలితాలు.. ప్రతిరోజూ డైట్ పానీయాలు తీసుకున్నవారు, నీరు తాగినవారితో పోలిస్తే దాదాపు సమానంగా బరువు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. బరువు తగ్గించే క్రమబద్ధమైన కార్యక్రమంలో భాగంగా తీసుకుంటే, డైట్ సాఫ్ట్ డ్రింక్స్ కూడా నీటితో సమాన మైన ఫలితాలను అందించే అవకాశం ఉంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ ప్రచురించిన ఈ అధ్యయనంలో, దీర్ఘకాలికంగా బరువు తగ్గేందు కు డైట్ సాఫ్ట్ డ్రింక్స్ దాదాపు నీటితో సమాన మైన ఫలితాలను ఇచ్చినట్లు వెల్లడైంది. కేలరీలు లేని లేదా తక్కువ కేలరీలు కలిగిన స్వీటెనర్లతో తయారుచేసే పానీయాలపై ఇప్పటివరకు నిర్వహించిన పరిశోధనల్లో ఇది అత్యంత సుదీర్ఘమైన, సమగ్రమైన యాదృచ్ఛిక నియంత్రిత అధ్యయనంగా పేర్కొన్నారు. ఎన్ఎన్ఎస్ లేదా డైట్ పానీయాలు...నాన్ న్యూట్రిటివ్ స్వీటెనర్స్ (ఎన్ఎన్ఎస్) అనేవి చక్కెరకు ప్రత్యామ్నాయంగా పానీయాలు, ఆహార పదార్థాల్లో ఉపయోగించే తక్కువ లేదా సున్నా కేలరీల తీపి పదార్థాలు. 104 వారాల పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్‌లో, దీర్ఘకాలిక బరువు నిర్వహణ కోసం ఎన్ఎన్ఎస్ పానీయాలు లేదా డైట్ పానీయాలు నీటితో సమానమైన ఫలితాలను అందించినట్లు వెల్లడైంది. ముఖ్యంగా అసిసల్ఫేమ్ పొటాషియం (అసిసల్ఫేమ్-కె), ఆస్పర్టేమ్, సుక్రలోజ్ వంటి స్వీటెనర్లు కలిగిన పానీయాలను పరిశీలించారు. ఈ పరిశోధన బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైంది. రెండు బృందాల్లోనూ శరీర కూర్పు, నడుము చుట్టు కొలత, పలు జీవక్రియలకు సంబంధించిన కొలమానాల్లో మెరుగుదల కనిపించింది. అధిక బరువు లేదా ఊబకాయ సమస్యలు ఎదుర్కొంటున్న 493 మంది పెద్దలు ఈ పరిశోధనలో పాల్గొన్నారు. వీరికి క్రమబద్ధమైన ప్రవర్తనా ఆధారిత బరువు నిర్వహణ కార్యక్రమాన్ని అమలు చేశారు. యాదృచ్ఛిక పద్ధతిలో పాల్గొన్నవారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి రోజూ నీరు, మరో బృందానికి మార్కెట్లో అందుబాటులో ఉన్న డైట్ పానీయాలను అందించారు. ఈ పానీయాల్లో ఉపయోగించిన స్వీటెనర్ల పరిమాణం యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ అథారిటీ (ఈఎఫ్ఎస్ఏ) నిర్దేశించిన భద్రతా పరిమితులకు లోబడి ఉంది. మెరుగ్గా ఫలితాలు.. ప్రతిరోజూ డైట్ పానీయాలు తీసుకున్నవారు, నీరు తాగినవారితో పోలిస్తే దాదాపు సమానంగా బరువు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. బరువు తగ్గించే క్రమబద్ధమైన కార్యక్రమంలో భాగంగా తీసుకుంటే, డైట్ సాఫ్ట్ డ్రింక్స్ కూడా నీటితో సమానమైన ఫలితాలను అందించే అవకాశం ఉంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ ప్రచురిం చిన ఈ అధ్యయనంలో, దీర్ఘకాలికంగా బరువు తగ్గేందు కు డైట్ సాఫ్ట్ డ్రింక్స్ దాదాపు నీటితో సమాన మైన ఫలితాలను ఇచ్చినట్లు వెల్లడైంది. ఎన్ఎన్ఎస్ పానీయాలు దీర్ఘకాలంలో జీవక్రియకు హాని కలిగిస్తాయని లేదా ఆకలిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని చెప్పే వాదనలకు ఈ ఫలితాలు మద్దతు ఇవ్వడం లేదని అధ్యయనం పేర్కొంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్‌లో సైకాలజీ విభాగం డీన్ ప్రొఫెసర్ జోఆన్ హారోల్డ్ మాట్లాడుతూ, స్వీటెనర్లు ఆకలిని నియంత్రించే విధానాన్ని దెబ్బతీస్తాయని లేదా బరువు పెరగడానికి కారణమవుతాయని వ్యక్తమవుతున్న ఆందోళనలకు కఠినమైన, దీర్ఘకాలిక యాదృచ్ఛిక నియంత్రిత అధ్యయనంలో మద్దతు లభించలేదని తెలిపారు. డబ్ల్యూహెచ్‌ఓ మార్గదర్శకాలకు భిన్నం.. ఈ అధ్యయన ఫలితాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) 2023లో జారీ చేసిన మార్గదర్శకాలకు భిన్నంగా ఉన్నాయి. బరువు నియంత్రణ కోసం చక్కెర రహిత స్వీటెనర్లను ఉపయోగించవద్దని అప్పట్లో డబ్ల్యూహెచ్‌ఓ సూచించింది. వీటిని దీర్ఘకాలం వినియోగించడం వల్ల కొన్ని ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని కూడా హెచ్చరించింది. ముఖ్యంగా పెద్దల్లో టైప్-2 మధుమేహం, హృదయ సంబంధిత వ్యాధుల ముప్పు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ నిర్వహించిన ఈ కొత్త అధ్యయనానికి అమెరికన్ బెవరేజ్ అసోసియేషన్ నిధులు సమకూర్చింది. పరిశోధన ఫలితాల విశ్లేషణ, నివేదిక రూపకల్పనపై పరిశోధకులకు పూర్తి నియంత్రణ ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్య గమనిక: ఈ అధ్యయనం ప్రకారం, క్రమబద్ధమైన బరువు తగ్గింపు కార్యక్రమంలో డైట్ పానీయాలు నీటికి ప్రత్యామ్నాయంగా పనిచేస్తాయని తేలింది. ప్రతిరోజూ డైట్ పానీయాలు తీసుకున్నవారు, నీరు తాగినవారితో పోలిస్తే దాదాపు సమానంగా బరువు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. రెండు బృందాల్లోనూ శరీర కూర్పు, నడుము చుట్టు కొలత, పలు జీవక్రియలకు అయితే, దీనివల్ల ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ఫలితాలు వస్తాయని భావించకూడదు. అలాగే, ఈ ఒక్క అధ్యయనం ఆధారంగా డైట్ పానీయాలు దీర్ఘకాలికంగా పూర్తిగా సురక్షితమైనవని నిర్ధారించలేం.

# క్రికెట్‌లో విషాదం.. జింబాబ్వే మాజీ క్రికెటర్ కన్నుమూత

**- 36 ఏళ్లకే తుదిశ్వాస.. క్రీడాకారిణిగా, అంపైర్‌గా ప్రత్యేక గుర్తింపు**



**హరారే:** జింబాబ్వే క్రికెట్ రంగంలో విషాదం చోటుచేసుకుంది. ఆ దేశ మాజీ మహిళా క్రికెటర్, అంతర్జాతీయ అంపైర్ సారా దంబానేవానా (36) కన్నుమూశారు. ఆమె మరణవార్తతో జింబాబ్వే క్రికెట్ వర్గాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆటగానిగా దేశానికి ప్రాతినిధ్యం వహించడంతో పాటు, అనంతరం అంపైర్‌గా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆమె సేవలను క్రికెట్ వర్గాలు గుర్తుచేసుకుంటున్నాయి.సారా దంబానేవానా 2009 నుంచి 2014 వరకు జింబాబ్వే మహిళల జట్టు తరఫున క్రికెట్ ఆడారు. వేగవంతమైన బౌలర్‌గా జట్టుకు సేవలందించారు. 2011లో జరిగిన మహిళల ప్రపంచకప్ అర్హత పోటీల్లోనూ దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఆటగానిగా తన ప్రతిభను చాటుకున్న ఆమె, క్రికెట్‌పై ఉన్న ఆసక్తితో అంపైరింగ్ రంగంలోకి అడుగుపెట్టారు. క్రమంగా తన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అంతర్జాతీయ స్థాయికి ఎదిగారు.2022లో అంతర్జాతీయ క్రికెట్ మండలి అభివృద్ధి అంపైర్ల జాబితాలో చోటు సంపాదించిన తొలి జింబాబ్వే మహిళగా ఆమె గుర్తింపు పొందారు. 2023లో అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించడం ప్రారంభించారు. అదే ఏడాది దక్షిణాఫ్రికాలో జరిగిన అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు అంపైర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రపంచకప్ ఫైనల్‌కు అంపైర్‌గా వ్యవహరించిన తొలి జింబాబ్వే మహిళగా చరిత్ర సృష్టించారు.అక్కడితో ఆగకుండా తన ప్రస్థానాన్ని కొనసాగించిన సారా, 2024 మహిళల టీ20 ప్రపంచకప్, 2025 మహిళల వన్డే ప్రపంచకప్ పోటీల్లోనూ అంపైర్‌గా విధులు నిర్వర్తించారు. పురుషుల, మహిళల అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు కూడా అంపైరింగ్ చేశారు. మొత్తం 72 సీనియర్ అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైర్‌గా వ్యవహరించి తన ప్రతిభను నిరూపించుకున్నారు.మార్చిలో వైద్య ప్రక్రియ అనంతరం ఆసుపత్రిలో చేరిన ఆమె చికిత్స పొందుతూ అక్టోబర్ 12న మరణించినట్లు సమాచారం. ఆమె మృతి పట్ల అంతర్జాతీయ క్రికెట్ మండలి, జింబాబ్వే క్రికెట్ వర్గాలు సంతాపం వ్యక్తం చేశాయి. క్రీడాకారిణిగా ప్రారంభమైన ఆమె ప్రయాణం అంతర్జాతీయ అంపైర్ స్థాయికి చేరడం ఎంతోమంది యువతులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నాయి.చిన్న వయసులోనే సారా దంబానేవానా మరణించడం జింబాబ్వే క్రికెట్‌కు తీరని లోటు. మైదానంలో ఆటగానిగా, అనంతరం అంపైర్‌గా ఆమె అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోనున్నాయి.

# ఆస్ట్రేలియా పర్యటనకు ఇంగ్లండ్ జట్ల ప్రకటన

**హ్యారీ బ్రూక్ నాయకత్వంలో వన్డే, టీ20 జట్లు సిద్ధం.. యువ ఆటగాళ్లకు పెద్దపీట**

**లండన్:** ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా జరిగే వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ సిరీస్‌ల కోసం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు జట్లను ప్రకటించింది. ఈ పర్యటనకు హ్యారీ బ్రూక్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేస్తూ రెండు ఫార్మాట్లలోనూ జట్టుకు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఆస్ట్రేలియా గడ్డపై జరిగే ఈ సిరీస్‌లను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇంగ్లండ్ జట్టు, అనుభవజ్ఞులతో పాటు ప్రతిభావంతులైన యువ ఆటగాళ్లకు కూడా అవకాశాలు కల్పించింది. జట్టు ఎంపికలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు, ఆస్ట్రేలియాను వారి సొంత గడ్డపైనే ఎదుర్కొనేందుకు పటిష్ఠమైన కూర్పుపై దృష్టి సారించింది.వన్డే, టీ20 ఫార్మాట్లకు 16 మంది చొప్పున ఆటగాళ్లను ఎంపిక చేసినట్లు ప్రకటించింది. జోఫ్రా ఆర్చర్ వన్డే జట్టులో తిరిగి చోటు దక్కించుకోవడం విశేషం. అలాగే, గాయం నుంచి కోలుకుంటున్న జాకబ్ బెథెల్‌కు రెండు ఫార్మాట్లలోనూ అవకాశం కల్పించారు. మరోవైపు, టీ20 జట్టులో యువ ఆటగాళ్లు థామస్ రే, ఎడీ జాక్ తొలిసారి స్థానం సంపాదించారు. ఈ ఎంపిక ద్వారా యువ ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో వారికి తమ సత్తా చాటుకునే అవకాశం కల్పించినట్లయింది.అయితే, ఇంగ్లండ్ జట్టుకు జోస్ బట్లర్ అందుబాటులో లేకపోవడం కొంత లోటుగా మారనుంది. తొడ కండరాల గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న బట్లర్ ఈ పర్యటనకు దూరమయ్యాడు. అతడి గైర్హాజరీలో జట్టు సమతూకాన్ని కాపాడటం, బ్యాటింగ్ విభాగాన్ని బలోపేతం చేయడం జట్టు యాజమాన్యానికి కీలకంగా మారనుంది. హ్యారీ బ్రూక్ నాయకత్వంలో ఆటగాళ్లు సమష్టిగా రాణిస్తే ఆస్ట్రేలియాపై మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారు. ఈ




పర్యటనలో భాగంగా నవంబర్ 13న పెర్త్ వేదికగా తొలి వన్డే జరగనుంది. నవంబర్ 15న అడిలైడ్‌లో రెండో వన్డే, నవంబర్ 18న హోబార్ట్‌లో మూడో వన్డే నిర్వహించనున్నారు. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ముగిసిన అనంతరం ఇరు జట్లు టీ20 పోరుకు సిద్ధం కానున్నాయి. నవంబర్ 21న తొలి టీ20 మ్యాచ్‌తో ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభమవుతుంది. నవంబర్ 23, 26, 28 తేదీల్లో తదుపరి మ్యాచ్‌లు జరగనుండగా, డిసెంబర్ 2న కాన్‌బెర్రాలో జరిగే చివరి టీ20తో ఇంగ్లండ్ పర్యటన ముగియనుంది.ఆస్ట్రేలియా సొంత మైదానాల్లో ఆ జట్టును ఎదుర్కోవడం ఇంగ్లండ్‌కు సవాలుతో కూడుకున్నదే. అక్కడి పిచ్‌లు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆడటం, ప్రత్యర్థి బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కోవడం, కీలక సమయాల్లో వికెట్లు కాపాడుకోవడం జట్టు విజయావకాశాలను నిర్ణయించనున్నాయి. ముఖ్యంగా యువ ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి రాణిస్తే ఇంగ్లండ్‌కు అదనపు బలం చేకూరనుంది. బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్ వంటి ఆటగాళ్ల ప్రదర్శన కూడా కీలకం కానుంది.మొత్తంగా, ఆస్ట్రేలియా పర్యటన కోసం ఇంగ్లండ్ ప్రకటించిన జట్లు క్రికెట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. హ్యారీ బ్రూక్ నాయకత్వంలో ఇంగ్లండ్ జట్టు వన్డే, టీ20 సిరీస్‌లలో ఎలా రాణిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, స్వదేశంలో బలంగా ఉండే ఆస్ట్రేలియాను ఇంగ్లండ్ ఏ మేరకు నిలువరిస్తుందో చూడాలి. రెండు జట్ల మధ్య జరిగే ఈ పోటీ హోరాహోరీగా సాగుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

# ప్రపంచకప్ టికెట్లకు భారీ డిమాండ్

**కేవలం 12 రోజుల్లోనే 1.5 కోట్ల దరఖాస్తులు.. 142 దేశాల నుంచి క్రికెట్ అభిమానుల ఆసక్తి**

**దుబాయ్:** ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 2027 పురుషుల వన్డే ప్రపంచకప్ టికెట్లకు భారీ స్పందన లభిస్తోంది. టికెట్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన కేవలం 12 రోజుల్లోనే ఏకంగా 1.5 కోట్లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా 142 దేశాలకు చెందిన అభిమానులు టికెట్ల కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి అక్టోబర్ 13న వెల్లడించింది. ప్రపంచకప్‌పై అభిమానుల్లో ఉన్న ఆసక్తికి ఈ స్పందన నిదర్శనంగా నిలుస్తోంది.ప్రపంచకప్ టికెట్ల కోసం ఇప్పటివరకు 44,23,417 నమోదు ప్రక్రియలు పూర్తయ్యాయని, వాటి ద్వారా మొత్తం 1,50,83,752 టికెట్ల కోసం దరఖాస్తులు అందాయని అంతర్జాతీయ క్రికెట్ మండలి తెలిపింది. టికెట్ల దరఖాస్తుల సంఖ్య వేగంగా పెరుగుతుండటం విశేషం. గత వారం నాటికి సుమారు 10 లక్షలుగా ఉన్న దరఖాస్తులు, కొద్ది రోజుల వ్యవధిలోనే కోటిన్నరకు చేరడం క్రికెట్ ప్రపంచంలో ఈ మెగా టోర్నీకి ఉన్న ఆదరణను తెలియజేస్తోంది.టికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటున్న దేశాల్లో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, భారత్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల అభిమానులు ముందంజలో ఉన్నారు. ముఖ్యంగా భారత్‌లో క్రికెట్‌కు ఉన్న అపారమైన ఆదరణ నేపథ్యంలో భారత అభిమానుల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయి. ప్రపంచంలోని ప్రముఖ జట్లు పాల్గొనే ఈ టోర్నీలో తమ



అభిమాన ఆటగాళ్లను ప్రత్యక్షంగా వీక్షించేందుకు క్రికెట్ ప్రేమికులు ఆసక్తి చూపుతున్నారు.2027 ప్రపంచకప్ అక్టోబర్ 2 నుంచి నవంబర్ 21 వరకు జరగనుంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా సంయుక్తంగా ఈ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. దాదాపు 24 ఏళ్ల విరామం తర్వాత వన్డే ప్రపంచకప్ ఆఫ్రికా ఖండానికి తిరిగి వస్తుండటంతో ఈసారి పోటీలపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది.

వివిధ దేశాల నుంచి అభిమానులు తరలివచ్చే అవకాశం ఉండట ంతో ఆతిథ్య దేశాల్లోనూ ఏర్పాట్లపై దృష్టి సారిస్తు న్నారు. టికెట్ల కోసం దరఖాస్తు చేసుకునే గడువు నవంబర్ 21, 2026 వరకు కొనసాగనుంది. దరఖాస్తు సమయంలో ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. టికెట్లకు డిమాండ్ అందుబాటులో ఉన్న సంఖ్యను మించితే, లాటరీ పద్ధతిలో టికెట్లు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పిస్తారు.

దరఖాస్తు చేసుకున్నంత మాత్రాన టికెట్ ఖరారైనట్లు కాదని, ఎంపికైన వారికి తదుపరి కొనుగోలు వివరాలను ఇ-మెయిల్ ద్వారా తెలియజేస్తామని అంతర్జాతీయ క్రికెట్ మండలి వెల్లడించింది.ప్రపంచకప్‌కు ఇంకా ఏడాది సమయం ఉన్నప్పటికీ టికెట్ల కోసం ఇంత భారీ స్థాయిలో దరఖాస్తులు రావడం నిర్వాహకులకు ఉత్సాహాన్నిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులను ఒక్కచోట చేర్చే ఈ మెగా టోర్నీ కోసం ఇప్పటి నుంచే ఆసక్తి పెరుగుతుండటంతో,

# ఐసీసీ పురస్కారాల్లో భారత క్రికెటర్ల జోరు

**● ఐదోసారి శుభ్‌మన్ గిల్‌కు నెలవారీ అవార్డు.. రెండోసారి షఫాలీ వర్మకు పురస్కారం**




**దుబాయ్**: అంతర్జాతీయ క్రికెట్‌లో భారత ఆటగాళ్లు మరోసారి తమ సత్తా చాటారు. సెప్టెంబర్ నెలకు సంబంధించిన అంతర్జాతీయ క్రికెట్ మండలి పురుషుల, మహిళల ఉత్తమ ఆటగాళ్ల పురస్కారాలను భారత క్రికెటర్లు శుభ్‌మన్ గిల్, షఫాలీ వర్మ దక్కించుకున్నారు. గిల్ తన కెరీర్‌లో ఐదోసారి ఈ పురస్కారాన్ని అందుకోగా, షఫాలీ వర్మ రెండోసారి ఈ గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఒకే నెలలో పురుషుల, మహిళల విభాగాల్లోనూ భారత ఆటగాళ్లే విజేతలుగా నిలవడం విశేషం. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ మండలి అక్టోబర్ 13న ప్రకటించింది.**గిల్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన**భారత వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతంగా రాణించారు. తొలి రెండు వన్డేల్లోనే 333 పరుగులు సాధించి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించారు. తొలి వన్డేలో 110 పరుగులు చేసిన గిల్, రెండో వన్డేలో అజేయంగా 223 పరుగులతో చెలరేగారు. ఈ ఇన్నింగ్స్‌లో 26 ఫోర్లు, ఎనిమిది సిక్సర్లు బాదారు. లక్ష్య ఛేదనలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా నిలవడంతో పాటు, వన్డేల్లో అత్యంత వేగంగా ద్విశతకం పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టించారు.గిల్ ప్రదర్శనతో వెస్టిండీస్‌తో తొలి రెండు మ్యాచ్‌ల్లోనూ భారత్ విజయం సాధించింది. ఈ అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా సెప్టెంబర్ నెల పురుషుల ఉత్తమ ఆటగాడి పురస్కారం ఆయనకు లభించింది. గతంలో 2023 జనవరి, 2023 సెప్టెంబర్, 2025 ఫిబ్రవరి, 2025 జూలై నెలల్లోనూ ఈ అవార్డును గెలుచుకున్న గిల్, తాజాగా ఐదోసారి పురస్కారాన్ని అందుకుని కొత్త రికార్డు నెలకొల్పారు. ఈ విభాగంలో అత్యధికసార్లు అవార్డు గెలుచుకున్న ఆటగాడిగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకున్నారు.**షఫాలీ వర్మకు రెండోసారి గౌరవం**భారత మహిళా జట్టు ఓపెనర్ షఫాలీ వర్మ కూడా తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నారు. ఆసియా కప్, ఆసియా క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆమెకు మహిళల విభాగంలో సెప్టెంబర్ నెల ఉత్తమ ఆటగాడి పురస్కారం లభించింది. ఆసియా కప్‌లో ఐదు ఇన్నింగ్స్‌ల్లో 236 పరుగులు చేసి అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణిగా నిలిచారు. కీలకమైన సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌ల్లోనూ పరుగులు సాధించి భారత జట్టు విజయానికి దోహదపడ్డారు.ఆసియా క్రీడల్లోనూ షఫాలీ తన దూకుడును కొనసాగించారు. మూడు ఇన్నింగ్స్‌ల్లో 188 పరుగులు సాధించారు. బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో కేవలం 49 బంతుల్లోనే 100 పరుగులు చేసి తన తొలి అంతర్జాతీయ టీ20 శతకాన్ని నమోదు చేశారు. బ్యాటింగ్‌తో పాటు బంతితోనూ రాణించిన ఆమె, ఆసియా కప్, ఆసియా క్రీడల్లో భారత్ విజయాల్లో కీలక పాత్ర పోషించారు.

# గెలుపు బాటలో హైదరాబాద్

**హైదరాబాద్:** త్రిపురతో జరుగుతున్న రంజీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్‌బి మ్యాచ్‌లో హైదరాబాద్ గెలుపు బాటలో ప్రయాణిస్తోంది. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 294 పరుగులకు ఆలౌటైంది. దీంతో జట్టుకు కీలకమైన తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. త్రిపుర మొదటి ఇన్నింగ్స్‌లో 134 పరుగులకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. కాగా, సోమవారం రెండో రోజు హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో మెరుగైన ప్రదర్శన చేసింది. రుథిక్ యాదవ్ 150 బంతుల్లో ఐదు ఫోర్లతో 61 పరుగులు చేశాడు. రాహుల్ రాదేశ్ (40), చామ మిలింద్ (40),




అనికేత్ రెడ్డి (20) పరుగులు చేయడంతో హైదరాబాద్ కీలకమైన ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ చేపట్టిన త్రిపురను హైదరాబాద్ బౌలర్లు హడలెత్తించారు. అద్భుత బౌలింగ్‌తో త్రిపుర బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్ బాట పట్టించారు. తనయ్ త్యాగరాజన్ 3, కెప్టెన్ సిరాజ్ రెండు వికెట్లు తీశారు. సోమవారం ఆట ముగిసే సమయానికి త్రిపు 35 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 106 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఇన్నింగ్స్ ఓటమి తప్పించుకోవాలంటే మరో 54 పరుగులు చేయాలి. ప్రస్తుతం జింఖానా పిచ్ బౌలిం గ్‌కు అనుకూలంగా మారడంతో త్రిపురకు ఓటమి తప్పించు కోవడం దాదాపు అసాధ్యమేనని చెప్పాలి.

## రణ్‌బీర్ 'రామాయణ' నుంచి జటాయువు పోస్టర్




రణ్‌బీర్ కపూర్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ: పార్ట్–1' నుంచి మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'జటాయువు' పాత్రకు సంబంధించిన తొలి పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ ఈ పాత్రకు తన గొంతును అందించనున్నారు. 'ది వింగ్స్ ఆఫ్ ధర్మ' (ధర్మ రెక్కలు) పేరుతో విడుదలైన పోస్టర్‌లో జటాయువు తీక్షణమైన చూపులు ఆకట్టుకుంటున్నాయి. మరో దృశ్యంలో ఆ భారీ పక్షి రెక్కలు విప్పి కనిపిస్తోంది. ఈ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకున్న చిత్రబృందం.. రావణుడు సీతను అపహరించినప్పుడు అతడిని ఎదిరించేందుకు జటాయువు చూపిన ధైర్యాన్ని గుర్తుచేసింది. విజయం కోసం కాకుండా ధర్మం కోసం పోరాడిన వీరుడిగా జటాయువును అభివర్ణించింది. సినిమా ప్రచారంలో భాగంగా ఇప్పటికే పలు పాత్రల పోస్టర్లను విడుదల చేయగా.. తాజాగా జటాయువు పోస్టర్‌ను పరిచయం చేసింది. నితేశ్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవిదూబే నటిస్తున్నారు. నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్.. డీఎన్ఈజీ, యశ్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'రామాయణం' తొలి భాగాన్ని 2026 నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని చిత్రబృందం నిర్ణయించింది. రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా విడుదల కానుంది. ఇటీవల ముంబైలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి అంతర్జాతీయ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ హాజరయ్యారు. రణ్‌బీర్, సాయిపల్లవి, నిర్మాత నమిత్ మల్హోత్రా కూడా పాల్గొన్నారు. అయితే కార్యక్రమం సుమారు నాలుగు గంటలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో మీడియా ప్రతినిధుల నుంచి విమర్శలు వచ్చాయి. ఇదిలా ఉండగా, శ్రీరాముడి పాత్ర కోసం రణ్‌బీర్ మాంసాహారం, మద్యానికి దూరంగా ఉన్నారంటూ వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ మార్పులన్నీ ప్రత్యేకంగా సినిమా కోసమే చేశారనే విషయంపై స్పష్టత లేదు. ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకునే ప్రయత్నంలో భాగంగా శాకాహారాన్ని స్వీకరించడం, మద్యం, ధూమపానాన్ని మానేయడం గురించి రణ్‌బీర్ గతంలో మాట్లాడారు.

## శ్రీవారి సన్నిధిలో 'రణబాలి' జంట.

### విజయ్, రష్మిక ప్రత్యేక పూజలు



టాలీవుడ్ క్రేజీ పెయిర్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా తమ కొత్త చిత్రం 'రణబాలి' విడుదల సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున వీరిద్దరూ స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈరోజు సాయంత్రం హైదరాబాద్‌లో 'రణబాలి' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగనుండగా, దానికి ముందు స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.
సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి వచ్చిన విజయ్, రష్మిక ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దర్శనం అనంతరం వారు హైదరాబాద్‌కు తిరిగి రానున్నట్లు సమాచారం. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత విజయ్–రష్మిక జంటగా నటిస్తున్న మూడో చిత్రం కావడంతో 'రణబాలి'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. ఇప్పటికే విడుదలైన పాటలు, ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ చిత్రం ఈ నెల 16న దసరా పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు పలు ప్రత్యేకతలు ఉన్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దీనిని తెరకెక్కించింది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'ది మమ్మీ' ఫేమ్, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ ఈ చిత్రంలో ప్రతినాయకుడి పాత్ర పోషించడం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తోంది. ప్రముఖ సంగీత ద్వయం అజయ్–అతుల్ ఈ చిత్రానికి స్వరాలు సమకూర్చారు. ప్రస్తుతం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన చిత్ర బృందం, ఈరోజు ప్రీ రిలీజ్ ఈవెంట్‌తో ప్రేక్షకుల్లోకి సినిమాను మరింతగా తీసుకెళ్లేందుకు సిద్ధమైంది. అయితే, దేశవ్యాప్తంగా సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. భారీ అంచనాల మధ్య థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

## యంగ్ బ్యూటీకి పాన్ ఇండియా జాక్ పాట్!

నాలుగేళ్ల క్రితం కన్నడ సినీపరిశ్రమ నుంచి అద్భుతమైన జానపద కథతో బ్లాక్ బస్టర్ సినిమా వచ్చింది. ఆ తర్వాత 2025లో వచ్చిన ప్రీక్వెల్ కూడా బంపర్ హిట్టు కొట్టి ఆ హీరో, నిర్మాణ సంస్థలకు గొప్ప ఆదాయం, అంతకుమించిన పేరును కూడా తెచ్చిపెట్టింది. కేజీఎఫ్ తర్వాత అదే స్థాయిలో వరుస పెట్టి పాన్ ఇండియా విజయాలు దక్కడంతో కన్నడ పరిశ్రమలో కొత్త జోష్ కూడా వచ్చింది. ఆ తర్వాత చాలా మంది వరుసగా పాన్ ఇండియా సినిమాలు ట్రై చేస్తూనే ఉన్నారు.
ఇదిలా ఉంటే పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ సంగతి ఎలా ఉన్నా.. ఆ ఫ్రాంఛైజీలో నటించిన హీరోకి, నిర్మాణ సంస్థకు మధ్య వివాదాలు సద్దుమణగలేదన్న చర్చ వేడెక్కించేస్తోంది. బాలీవుడ్ లో కరణ్ జోహార్– కార్తీక్ ఆర్యన్ ఇష్యూలా ఈ ఇష్యూ కూడా ఏదో ఒక రోజు సెటిలయ్యేదే. కానీ ఇప్పటికీ ఇంకా వారి మధ్య పొరపొచ్చాలు తగ్గలేదని గుసగుస వినిపిస్తోంది. బ్లాక్ బస్టర్ ప్రీక్వెల్ చాప్టర్ 1 విడుదలై ఇప్పటికి ఏడాది పూర్తి కాగా.. నిర్మాణ సంస్థ పేరును మెన్షన్ చేయకుండా హీరో, అలాగే హీరో పేరును ప్రస్థావించకుండా నిర్మాణ సంస్థ సోషల్ మీడియాల్లో వార్షికోత్సవ పోస్టును షేర్ చేయడంతో వారి మధ్య ఇంకా ఏదీ సెట్ రైట్ కాలేదని అర్థమైంది. అలాగే అదే చిత్రంలో నటించిన హీరోయిన్ కి, హీరోకి మధ్య కూడా కొన్ని విభేధాలొచ్చాయని.. వారి మధ్య కూడా మాటల్లేవనే ప్రచారం అప్పట్లో సాగింది. సరిగ్గా ఇదే కారణంతో తెలుగులో బ్లాక్ బస్టర్ ఫ్రాంఛైజీలో తన సరసన ఆ హీరోయిన్ నటించాల్సి ఉన్నా ఆ హీరో అవకాశం కల్పించలేదని గుసగుస వినిపిస్తోంది. ఇలాంటి సమయంలోనే వరుస హిట్లతో దూసుకుపోతున్న మమిత బైజుతో రీప్లేస్ చేసారని తెలుస్తోంది. ఇటీవల విశ్వనాథ్ అండ్ సన్స్, బెత్లహాం కుటుంబం చిత్రాలతో బంపర్ హిట్లు అందుకున్న ఈ యువనటి జాక్ పాట్ కొట్టినట్టేనన్న చర్చ సాగుతోంది. హీరోలతో సత్సంబంధాలు లేకపోతే అరుదైన అవకాశాలు ఛేజారుతాయనడానికి ఇది ఒక ఉదాహరణ. అయితే అదే సమయంలో మరో ప్రతిభావనికి ఆ అవకాశం దక్కింది. అయితే దీనిపై ఇంకా అధికారికంగా చిత్రబృందం ధృవీకరించాల్సి ఉంది. పాన్ ఇండియాలో బిగ్ ప్లానింగ్ తో తెరకెక్కుతున్న ఈ సీక్వెల్/ ప్రీక్వెల్ సినిమాకి సంబంధించిన అధికారిక అప్ డేట్స్ ఇకపై విడుదల కానున్నాయని సమాచారం



## డిసెంబర్ 4న ఆర్య 'హలో కాదల్' విడుదల..

### ఆసక్తి రేపుతున్న టీజర్




తమిళ నటుడు ఆర్య కథానాయకుడిగా నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'హలో కాదల్'. ఆర్య కెరీర్‌లో ఇది 40వ చిత్రం కావడం విశేషం. ఈ చిత్రంలో నిఖిలా విమల్, 'బేబీ' ఫేమ్ వైష్ణవి చైతన్య కథానాయికలుగా నటిస్తున్నారు. తాజాగా చిత్ర బృందం ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ 4న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. విడుదల తేదీ ప్రకటనతో పాటు మేకర్స్ ఒక ఆసక్తికరమైన టీజర్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీజర్ ప్రస్తుతం ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. విమానంలో నిఖిలా విమల్, వైష్ణవి చైతన్య సంభాషించుకుంటున్న దృశ్యంతో ఈ టీజర్ ప్రారంభమవుతుంది. వైష్ణవి తన ప్రేమకథ గురించి వివరిస్తుండగా, అందులో ఆర్య కనిపిస్తారు. అయితే, తన భర్తతో తనకున్న ప్రేమకథ అంతకంటే ఆసక్తికరంగా ఉంటుందని నిఖిల చెబుతుంది. ఆమె భర్త పాత్రలో కూడా ఆర్యనే కనిపించడంతో కథలో ఏదో వైవిధ్యమైన మలుపు ఉందని స్పష్టమవుతోంది. మలయాళంలో విజయవంతమైన 'ప్రణయ విలాసం' చిత్రానికి దర్శకత్వం వహించిన నిఖిల్ మురళి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతాన్ని అందిస్తుండగా, జీవా శంకర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ జూన్ నెలలోనే పూర్తికాగా, ప్రస్తుతం పోస్ట్–ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆర్య, సాయేషా తమ సొంత నిర్మాణ సంస్థ 'ది షో పీపుల్' బ్యానర్‌పై కిషోర్ టితో కలిసి ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



## ఊటీలో కీలక షెడ్యూల్ ప్రారంభం

విక్టరీ వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, హిట్ మెషీన్ అనిల్ రావిపూడి సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న చిత్రం 'జనవరి 12 విడుదల'. ఈ సినిమా తాజా షెడ్యూల్‌ను చిత్ర బృందం ఊటీలో ప్రారంభించింది. సుందరమైన ప్రకృతి అందాల నడుమ ఈ షెడ్యూల్ జరగనుంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్, అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. వెంకటేష్ సరసన కీర్తి సురేష్, కల్యాణ్ రామ్ సరసన కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టి, అజయ్ ఘోష్, ఉపేంద్ర లిమాయే సహా ప్రధాన తారాగణమంతా ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారు. ఈ షెడ్యూల్‌లో రెండు అద్భుతమైన పాటలతో పాటు కథలో కీలకమైన పలు సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఊటీలోని ప్రకృతి అందాలు ఈ సన్నివేశాలకు మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. వెంకటేష్, నందమూరి కల్యాణ్ రామ్, అనిల్ రావిపూడి విజయవంతమైన కాంబినేషన్‌లో వస్తున్న ఈ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## "ఆలోచనలు మారుతూ ఉంటాయి"..

### డేటింగ్ వ్యాఖ్యలపై శోభిత ధూళిపాళ్ల వివరణ!

నటుడితో డేటింగ్ చేయనని గతంలో చేసిన వ్యాఖ్యలపై నటి శోభిత ధూళిపాళ్ల స్పందించింది. అప్పట్లో తన ఆలోచనలు వేరుగా ఉండటంతో అలా చెప్పానని తెలిపింది. వయసు పెరిగే కొద్దీ ఆలోచనలు మారుతుంటాయని చెప్పింది. పరిస్థితులకు అనుగుణంగా అభిప్రాయాలు మార్చుకోవడంలో తప్పులేదని అభిప్రాయపడింది.
ప్రేమంటే కేవలం రొమాన్స్ మాత్రమే కాదని శోభిత పేర్కొంది. అది ఇద్దరి మనసుల కలయిక అని వివరించింది. ఎప్పుడూ ఒకేలా ఆలోచించడం కంటే మార్పును స్వీకరించడం ముఖ్యమని అభిప్రాయపడింది. వ్యక్తిగత జీవితంపై వచ్చే వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వకూడదని శోభిత సూచించింది. సమాజంలో అభిప్రాయాలు మారుతుంటాయని, వాటిని పట్టించుకుంటూ పోతే మనల్ని మనం కోల్పోయే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించింది. మన వ్యక్తిత్వంపై స్పష్టతతో ఉండాలని చెప్పింది. శోభిత, నాగచైతన్య 2024లో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.